నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
30 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# ఎన్నికల వేళ.. సైకిల్ జోరు



## టిడిపిలోకి ఊపందుకున్న వలసలు

## వైసిపిని వీడుతున్న నాయకులు, కార్యకర్తలు

## దామచర్ల సమక్షంలో టిడిపి తీర్థం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల సమీపిస్తున్న వేళ టిడిపిలోకి చేరికలు ఊపందుకున్నాయి. ఒంగోలు నియోజకవర్గం పరిధిలోని డివిజన్లు, గ్రామాల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలోకి వస్తున్నారు. ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సమక్షంలో పార్టీలోకి చేరుతున్నారు. వారికి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు.

**17వ డివిజన్‌లో...**

మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు దాసరి వీరరాఘవలు, బొడ్డు ప్రసన్న, గట్టుబోయిన కృష్ణ ఆధ్వర్యంలో 17వ డివిజన్ ప్రగతి కాలనికు చెందిన వైసీపి నాయకులు చిరుగూరి సంజీవరావు, రమేష్, సన్నిపోగు రాజు, పులుకూరి ఎలీషాలు టిడిపిలోకి చేరారు. వారితో పాటు 50 మంది వారి అనుచరులు, కుటుంబ సభ్యులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సమక్షంలో పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉలిచి గ్రామవాసులు....**

నగరంలోని పార్టీ కార్యాలయంలో ఉలిచి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు చుంచు లక్ష్మినారాయణ, చుంచు శేషగిరిరావు, బొద్దులూరి శ్రీనివాసరావు, చేజర్ల శీనయ్య, నూతలపాటి వెంకటేశ్వర్లులు టిడిపిలోకి చేరారు. వారితో 45 మంది సభ్యులు వైసీపీని వీడి టీడీపీలోకి వచ్చారు. వారికి దామచర్ల జనార్ధన్ పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ నరసింహ రావు, మాజీ పొగాకు సమాఖ్య అధ్యక్షులు చుంచు శేషయ్య, చుంచు సింగయ్య, చందు, బూత్ ఇంచార్జి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.





3 లో...

## ప్రలోభాలకు అడ్డుకట్ట వేయండి

తనిఖీల పేరుతో సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దు

ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

ఎన్నికల స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రా

# కందుకూరుకిచ్చిన హామీలు ఏమయ్యాయి

హామీలపై మాట్లడకుండా కూటమిపై విమర్శలా

కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపడంలో మోసం

2014లో చంద్రబాబు హామీలన్నీ పూర్తి

అన్నా క్యాంటీన్లను ఎత్తివేసింది మీరు కాదా..

బుర్రా అన్ని పంచాయితీల్లో సహాయం లేకుండా తిరగాలి

అప్పుడే లోకల్ అని ఒప్పుకుంటా: ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: జగన్‌మోహన్‌రెడ్డి నిన్నటి సభలో కందుకూరు ప్రస్తావన లేకుండా గతంలో ఇచ్చిన హామీలను మరచి చేసిన ప్రసంగం ఊకదంపుడు ఉపన్యాసంలా ఉందని ఈ ఐదేళ్లలో ఏమీ చేయలేక, చేసిన ఘనకార్యాలు చెప్పుకోలేక, కేవలం చంద్రబాబును, కూటమి పార్టీలను విమర్శించడానికే కందుకూరు వచ్చినట్టుగా ఉందని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. కందుకూరు టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 నెలల క్రితం రామాయపట్నం వచ్చినప్పుడు, ప్రజలందరి సాక్షిగా రాళ్లపాడు ఎడమకాలువ, కందుకూరు బైపాస్ రోడ్డు, మున్సిపాలిటీ కోసం నువ్వు ఇచ్చిన హామీలు నీకు గుర్తున్నాయా జగన్? మరి వాటి




గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ఎన్నికలకు ముందు నువ్వు ఇచ్చిన సంపూర్ణ మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, జనవరి 1న జాబ్ క్యాలెండర్ ఇలాంటి హామీల గురించి మాట్లాడలేదు ఎందుకని, నోరు మూగబోయిందా అన్నారు. కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపడంలో మీది పచ్చి మోసం, రాజకీయ ఒత్తిళ్లతోనే అలా చేశామని ఈ మధ్య కందుకూరు వచ్చిన ఒక ఐఏఎస్ బహిరంగంగా చెప్పారు. కందుకూరును మళ్లీ ప్రకాశంలో కలుపుతామని బుర్రా చెప్పారు. కందుకూరుకు అన్యాయం చేసింది మీరే, ఇప్పుడు మాట మారుస్తోంది మీరే. మీ ద్వంద్వ వైఖరి ప్రజలకు అర్థమైందన్నారు. 2014 ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ చంద్రబాబు నెరవేర్చారని, 5 రూపాయలకు అన్నా క్యాంటీన్లు పెడితే మీరు మూసేశారు. మా ప్రభుత్వంలో మిగతా 3లో



12 లో...

## మర్రిపూడిలో నేడు బాలకృష్ణ ఎన్నికల ప్రచారం

బహిరంగ సభను జయప్రదం చేయాలి

రాష్ట్ర టిడిపి కార్యదర్శి దామచర్ల సత్య

# అభివృద్ధి నిరోధకుడు జలగన్న

చంద్రబాబుతోనే రాష్ట్రానికి స్వర్ణయుగం

ప్రజావేదిక కూల్చివేతతోనే ప్రజా వ్యతిరేకత

ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించలేక చేతులెత్తివేత

అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్

సంతమాగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్రంలో గడిచిన ఐదు సంవత్సరాలలో అభివృద్ధి నిరోధకుడుగా పనిచేసిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని ఇక ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని రాష్ట్రానికి స్వర్ణయుగం రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రాష్ట్రంలో గడిచిన ఐదు సంవత్సరాలలో ప్రజా వేదిక కూల్చివేత నుంచి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడిన జగన్‌రెడ్డిని ఇక ఇంటికి



సాగనంపాలని కోరారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉన్న 2014-19 సంవత్సరాల మధ్య 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించిన ఘనత చంద్రబాబు నాయుడుకు చెందుతుందన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో మిగతా 3లో

## ఉమ్మడి కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉమ్మడి కూటమితోనే ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.కర్లపాలెం మండలం శీలంవారిపాలెం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సుమారు 26 మంది వైసీపి నుండి టీడీపిలోకి చేరారు.పెద్దలు శీలం శ్రీనివాస రెడ్డి, పిట్ల వేణుగోపాల రెడ్డి, పిట్టు శ్రీనివాస రెడ్డి, డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తిల ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ రాజు పిట్టు శ్రీనివాసుల రెడ్డి, పిట్టు వీరారెడ్డి, పిట్టు రామకృష్ణారెడ్డి, పిట్టు దేవేంద్రరెడ్డి, పిట్టు కొండల రెడ్డి, పిట్టు నాగేంద్ర రెడ్డి, పిట్టు కొండలరెడ్డి, పిట్టు బుజ్జి రెడ్డి, పిట్టు బుల్లిరెడ్డి, దిడ్ల వీరారెడ్డి, తదితరులు టీడీపీ పార్టీలో చేరారు.వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ప్రతి గ్రామం మౌళికంగా అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. నాయ కులు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేనపార్టీ సమన్వయ కర్త నామన శివన్నారాయణ పాల్గొన్నారు.

## మర్రికట్టవలో పట్టభద్రుల దినోత్సవం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నర్రావారి పాలెం పంచాయితిలోని మర్రి కట్టవ ఎం. శివ పార్వతి అంగన్వాడి కేంద్రంలో సోమవారం సూపర్వైజర్ కె శేషు కుమారి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శేషు కుమారి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశామన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటల ద్వారా పూర్వపు విద్యనందించడంతో పాటు పౌష్టికాహారం ఇస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు 3 నుంచి 6 ఏళ్లలోపు తమ చిన్నారులను అంగ న్వాడీ కేంద్రా లకు పంపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పాల్ హారిస్ ఫెలోషిప్ అందుకున్న జిట్టా




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల మాజీ అధ్యక్షులు, జిట్టాస్ ఎంక్లేవ్ అధినేత జిట్టా శ్రీనివాసరావు కు ఆదివారం రాత్రి బాపట్ల రోటరీ కళ్యాణ మండపంలో జరిగిన రోటరీ 3150 గవర్నర్ అఫీషియల్ విజిట్ లో భాగంగా రోటరీ 3150 గవర్నర్ డాక్టర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి చేతుల మీదగా పాల్ హరీష్ ఫెలోషిప్ అందుకున్నారు. ఈ సందర్భంగా జిట్టాను సహచర రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల సభ్యులు అభినందించారు.

## వైకాపా తీర్థం పుచ్చుకున్న మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, తోటపల్లి గ్రామానికి చెందిన యాజలి శివశంకరవరప్రసాద్ సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య సమక్షంలో ఆయన వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా యువజన ప్రధానకార్యదర్శి కొలగాని శ్రీనివాసరావు, కొలగాని గోపి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ గెలిస్తే మీ ఆస్తులు లాక్కున్నట్టే: స్వామి





టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి మళ్ళీ గెలిస్తే మీ భూములపై ఆశలు వదులుకోవాల్సి వస్తుందని ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని పొందూరు, ఎం.నిడమ నూరు, మర్లపాడు, కందులూరు, మల్లవరపాడు, కారు మంచి గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజా ఆస్తులను దోచుకోవాలన్న లక్ష్యంగా ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం అమల్లోకి తీసుకు వస్తుందని, ఆ చట్టం వల్ల భూ యాజమాన్య హక్కులన్నీ ప్రభుత్వం చేతులకు వెళ్తాయని తెలిపారు. ఈ యాక్ట్ ద్వారా భూములు కొనుగోలు అమ్మకాలు జరిపినప్పటికీ ఒరిజినల్ డాక్యుమెంట్ ప్రభుత్వం వద్ద ఉంచుకొని, భూ యజమానులు మాత్రం జిరాక్స్ పత్రాలు ఇస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేస్తామని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని అందువల్లే మేనిఫెస్టో కూడా ఒక మానసిక రోగి తరహాలో ఇవ్వడం రాష్ట్ర ప్రజలను ఆశ్చర్యాన్ని గురుచేసిందన్నారు. చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో బాబు సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందాయన్నారు. వైసిపి అధికారంలో ఉండి కూడా జగన్మోహన్ రెడ్డి మన జిల్లాకు వలస పక్షులను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చిన ఆదిమూలపు సురేష్ ను మీ ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మాగుంట కుటు ంబం, దామచర్ల కుటుంబం గత 30 ఏళ్లుగా ప్రజాసే వలో మీ ముందు స్వచ్ఛమైన రాజకీయం చేసిన రాజకీ య నాయకులుగా గుర్తింపు ఉందన్నారు. ఇక్కడ కూర్చున్న వలస పక్షులు ఇద్దరు అవినీతి ఆరోపణలో మునిగి తెలారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్ర మైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఉన్న లిమర్లపాడు పంచాయతీ లోలి గ్రామ మాజీ ఉపసర్పంచ్ పావులూరి కోటయ్య, బుర్ర తిరుపతి స్వామి, రావులపల్లి వెంకటే శ్వర్లు, కుమారి, కోటేశ్వరరావు, అశోక్, ముప్పరాజు కిషోర్, పటాన్ మౌలాలి, తోపాటు వారికి చెందిన వారి కుటుంబాల వారు ఎంఎల్ఏ స్వామి సమక్షంలో తెలు గుదేశం పార్టీలో చేరారు. సింగరాయకొండ మండలం ఉల్లపాలెం గ్రామానికి చెందిన పలువురు గొల్లపోతు స్వాములు, చందన పది కుటుంబాల వారు వైసిపి నాయకులు స్వామి సమక్షంలో టిడిపిలో చేరగా వారికి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టంగుటూరు మండలంలో జరుగు తున్న ఎన్నికల ప్రచారంలో మర్రిపూడి మండలం శివరాయునిపేట ఎస్సీ కాలనీకి చెందిన అంబటి కిరణ్, అంబటి విష్ణు, అంబటి వర కుమార్, అంబటి సదానందం, వారు వారి కుటుంబ సభ్యులు గురజాల ఏసుపాదం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, బెజవాడ వెంకటే శ్వర్లు, బెల్లం జయంత్ బాబుతోపాటు బీజేపీ నాయ కులు బాలకోటయ్య, జనసేన నాయకులు కనపర్తి మనోజ్ కుమార్‌తోపాటు టిడిపి బిజెపి జనసేన నాయ కులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం



రేపల్లె, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డితో పార్టీకి పూర్వ వైభవం వస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్ర విభజన అనంతరం 10 సంవత్సరాల పాటు పాలించిన టిడిపి, వైసిపి ప్రభుత్వాలు మోడీకి ఊడిగం చేసి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ,ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్ తనకు 25 మంది ఎంపీలు ఇస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకువస్తానని హామీ ఇచ్చి తానే కేంద్రం వద్ద మెడలు వంచాడని ఆరోపించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో వైయస్సార్‌సీపీ, తెలుగుదేశం పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఏర్పడిందని చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని, 1952 సంవత్సరంలో పొట్టి శ్రీరాములు తెలుగు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్షతో ప్రాణ త్యాగం చేసి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టారని గుర్తు చేశారు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడి ఆత్మగౌరవం కోసం ప్రాణాలు వదిలారని ఆ మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిందని, పేద, బడుగు, బలహీన వర్గాల వారికి జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో కీలక రాజకీయ పదవులను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజలంతా భారతీయులు అందరు సమానమే అది చాటి చెప్పిన గొప్ప రాజకీయ పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశంలో మతతత్వ పార్టీగా బిజెపి ముద్ర వేసుకుందని చెప్పారు. బిజెపి మతతత్వ విధానాలను, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి రేపల్లె అసెంబ్లీ అభ్యర్థిగా తనకు బాపట్ల ఎంపీ అభ్యర్థి జెడి శీలంకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసన రామ కోటేశ్వరరావు, కూనపరెడ్డి వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ నాయకులు సిహెచ్ మనిలాల్, సిపిఐ పార్టీ నాయకులు గొట్టుముక్కల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పోలింగ్ స్టేషన్ తనిఖీ



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అద్దంకివారిపాలెంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్‌ను సోమవారం జిల్లా ఎన్నికల నోడల్ అధికారి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై. పిచ్చిరెడ్డి తనిఖీ చేశారు. వికలాంగులకు వీల్‌చైర్స్ ఏర్పాటు చేయాలని అక్కడి అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తీసికోవాల్సిన చర్యలను ఆయన సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ అధికారి వెంకటరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ బాపట్ల సేవలు ప్రశంసనీయం



బాపట్ల, మేజర్‌న్యూస్: స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో రోటరీ ఇంటర్నేషనల్ డిస్టిక్ 3150 గవర్నరు డాక్టర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి అఫీషియల్ పర్యటనలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల విచ్చేసి సూర్యలంక తీరమునందు సముద్రం ఒడ్డున పర్యాటకుల సౌకర్యార్థమై 14 సిమెంట్ బల్లలను గవర్నరు, సీఐ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం రోటరీ కళ్యాణ మండపంలో జరిగిన సభలో జ్యోతి ప్రజ్వలన చేసి గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి మాట్లా డుతూ బాపట్ల రోటరీ క్లబ్ ప్రారంభించి 65 సంవత్సరం దాటిన ది, విశిష్టత కలిగిన క్లబ్ అని ఈ సంవత్సరం ఇప్పటి వరకు సుమారు 50 సేవా కార్యక్రమాలు చేసి ఉన్నారని చిన్న క్లబ్ క్యాటగిరి లో బెస్ట్ క్లబ్ గా అవార్డు రావడం ఖాయం అని చెప్పారు. బాపట్ల పట్టణంలో మరియు చుట్టు పక్కల ఉన్న 16 ఉన్నత పాఠ శాల నుండి 2023- 2024 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సత్కరించటం జరిగినది. అలాగే వివిధ రంగాలలో నిష్టాతులైన ప్రము ఖులను సన్మానించారు. ఒకల గడ్డ రాధాకృష్ణమూర్తి హిందీ పండిట్, మన్నే శ్రీనివాసరావు ప్రముఖ రచయిత మరియు పరిశోధకులు, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. శ్రీనివాసరావు, ప్రముఖ ఉపాధ్యాయులు భారతీయ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు బి ఎస్.నా రాయణ బట్టు, ప్రధానో పాధ్యాయులు బత్తుల శివరామకృష్ణ, ప్రముఖ జర్న లిస్ట్ భాష, రామ కృష్ణ సేవాసమితి కార్యదర్శి నటరాజన్, ఎలి మెంటరీ ఎడ్యుకేషన్ ఇన్నోవేటర్ శ్రీమతి సౌజన్య మరి యు నిరుపేద మహిళలకు ముగ్గురుకు కుట్టు మిషన్లు, జిల్లా గ్రంథాలయముకు పది కుర్చీలు గవర్నరుచేతుల మీ దుగా అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు డాక్టర్ రావూరి వీరరాఘవ య్య ,కార్యదర్శి కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా, కోశాధికారి వేజె ండ్ల శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ మోరిశెట్టి సుధీర్ కుమార్, జిట్టా శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పగడాల పెద్ద రంగస్వామి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల పెద్ద రంగస్వామి సోమవారం డోర్ టు డోర్ వెలుపల్లె, జయరాంపురం, వెంగ ళరెడ్డిపల్లె, అంబవరం, కేఎస్ పల్లె, కొత్తపల్లి, తిమ్మాపురం కాంగ్రెస్ కార్యకర్తలు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఓటు వేయా లని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ వస్తే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా రైతులకు, మహిళలకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు పెడతాయని కాంగ్రెస్ ఓటు వేయాల్సిందిగా ఓటర్లను రంగస్వామి అభ్యర్థించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నగరం, మేజర్‌న్యూస్: రేపల్లె సబ్ స్టేషన్ 132కెవి మరమ్మత్తుల నిమిత్తం రేపు అనగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నగరం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని చెరుకుపల్లి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్. విజయశ్రీనివాస్ తెలిపారు.

# ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు అడ్డుకట్ట వేయండి

**ఎన్నికల స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా**




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటర్లను ప్రలోభపెట్టేలా తరలించే డబ్బును కట్టడి చేయడంపై మరింత దృష్టి పెట్టాలని ఎన్నికల స్పెషల్ జనరల్ అబ్జర్వరు రామ్ మోహన్ మిశ్రా చెప్పారు. అదే సమయంలో తనిఖీల పేరుతో సామాన్య జనానికి ఇబ్బంది కలిగించరాదని స్పష్టం చేశారు. సోమవారం జిల్లాకు వచ్చిన ఆయన ప్రకాశం భవనములో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగం చేపట్టినపై చర్యలపై సమీక్షించారు. ఇప్పటికే జిల్లాకు జనరల్ అబ్జర్వర్లుగా వచ్చిన అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె. మెహతా, ఖజాన్ సింగ్, పోలీసు అబ్జర్వరు హసీబ్ ఉర్ రెహమాన్‌లతో కలిసి జిల్లాలోని పరిస్థితిపై ఆరా తీశారు. జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ అంశాలను ఆయనకు వివరించారు. పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని ఇప్పటికే గుర్తించి వారికి తగిన శిక్షణను కూడా ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఓ.పి.ఓ.లకు కూడా శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి భద్రతాపరమైన చర్యలను తీసుకుంటున్నట్లు వివరించారు. వివిధ అంశాలకు సంబంధించి 16 ప్రత్యేక నోడల్ ఆఫీసర్లను జిల్లా స్థాయిలోనూ, అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలోనూ నియమించామని చెప్పారు. వీరి ద్వారా వివిధ అంశాలను నిరంతరం పరిశీలిస్తున్నామని, ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి., ఇతర బృందాల ద్వారా జిల్లాలోని పరిస్థితిని ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఓటర్లందరూ తమ హక్కును వినియోగించుకునేలా చూస్తున్నామని, ఈ దిశగా 'సంకల్పం' పేరుతో ప్రత్యేక స్టిక్కర్లను రూపొందించి ప్రతి ఇంటికీ అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. లైసెన్సుడ్ ఆయుధాలను డిపాజిట్ చేయించామని, నాన్ బెయిలబుల్ కేసులను ఎగ్జిక్యూట్ చేశామని, అనుమానతులపై బైండోవర్ కేసులు పెట్టామని చెప్పారు. సెల్‌ఫోన్ టవర్ల సామర్థ్యాన్ని పరీక్షించి కమ్యూనికేషన్ వ్యవస్థకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక మెసెంజర్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకున్నామని ఎస్పీ వివరించారు. ఓటర్లను ప్రలోభ పెట్టేలా తరలించే డబ్బు, మద్యం, ఇతర వస్తువుల కట్టడికి నిరంతర నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న డబ్బు, మద్యం, ఇతర వస్తువుల వివరాలను ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి మద్యం పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత ఎన్నికల సమయంలో సీజ్ చేసిన డబ్బు, మద్యం వివరాలను, ప్రస్తుత పరిస్థితిని పవర్ పాయింట్ ద్వారా పోల్చుతూ ఆయన వెల్లడించారు. దీనిపై స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా స్పందిస్తూ జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను అభినందించారు. ముఖ్యంగా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్న తీరును ప్రశంసించారు. అభ్యర్థులు చేస్తున్న ఖర్చుపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకుంటామంటూ 'సంకల్పం' పేరుతో ప్రతి ఇంటికీ స్టిక్కర్లు పంపిణీ చేసేలా జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. సువిధ యాప్ ద్వారా ఫిర్యాదులను సమర్థంగా సత్వరమే పరిష్కరిస్తున్న తీరుపైనా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, డిఆర్‌ఓ ఆర్. శ్రీలత, నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## మండుటెండల్లో తిరిగొచ్చి కూల్ వాటర్ తాగుతున్నారా.. అయితే మీరిది తప్పక తెలుసుకోవాలి



మేజర్‌న్యూస్: ప్రస్తుతం మనం విపరీతమైన ఎండ పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం 40 నుండి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడగాలులు తీవ్రంగా ఉన్నాయి. ఇక ఈ సమయంలో బయట ఎండలో తిరిగి వచ్చి ఇంటికి రాగానే చల్లని నీళ్ళు తాగుతున్నారా.. అయితే డేంజర్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాగా ఎండల్లో తిరిగొచ్చికూల్ వాటర్ తాగితే ఏమవుతుందంటే ఎండలు మండుతున్నాయి అని దాహం తీర్చుకోవటానికి చల్లని నీళ్ళు, ఐస్ వాటర్ తాగే వాళ్ళు ఈ అలవాటును వెంటనే మానుకోవాలని చెప్తున్నారు. తీవ్రమైన ఎండలో తిరిగి వచ్చి చాలా చల్లని నీటిని తాగితే ప్రమాదం అని హెచ్చరిస్తున్నారు. దీనివలన మన చిన్న రక్త నాళాలు పగిలిపోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

**శరీరంలో నీటి నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు నీళ్ళు తాగాలి**

విపరీతమైన ఎండల్లో తిరిగి తిరిగి వచ్చి బాగా చెమటలతో శరీరం డీహైడ్రేట్ అయిన తర్వాత ఇంటికి వచ్చి చల్లని నీళ్లను వెంటనే తాగితే చాలా డేంజర్ అని చెబుతున్నారు. శరీరంలో నీరంతా చెమట రూపంలో బయటకు వెళితే దానిని భర్తీ చేసుకోవడానికి నీళ్లను తాగాలి కానీ వెంటనే చల్లటి నీళ్లను తాగకూడదు. అది కూడా ఎండలో తిరిగి తిరిగి వచ్చిన వెంటనే తాగకూడదు.

**నీళ్ళు ఎలా తాగాలంటే...**

ఒకవేళ నీళ్లను తాగిన నార్మల్ వాటర్ అది కూడా నెమ్మదిగా తాగాలి. శరీర ఉష్ణోగ్రత నార్మల్ అవ్వడానికి కాసేపు టైం తీసుకోవాలి. ఆ తర్వాత కాస్త చల్లటి నీళ్లు తాగినా ఇబ్బంది అనిపించదు కానీ ఎండలు మండుతున్నాయని శరీరాన్ని చల్లబరుచుకోవడానికి ఊరికే చల్లటి నీళ్లు తాగడం మంచిది కాదని చెబుతున్నారు వైద్య నిపుణులు.

**అలా చేస్తే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం..**

విపరీతమైన ఎండల్లో తిరిగివచ్చి ఆ ఎండ తీవ్రత ప్రభావం మన శరీరం పైన, మెదడుపైన ఉన్నప్పుడు, వెంటనే చల్లటి నీళ్లను తాగడం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి ఎండాకాలంలో ఎండల్లో తిరిగి తిరిగి వచ్చి చల్లటి నీళ్లను తాగే అలవాటు ఉంటే మానుకోండి.

**కుండలో నీళ్ళు తాగితే మంచిది...**

శరీర ఉష్ణోగ్రతను నార్మల్ చేసుకునే కొంత సమయం ఇచ్చిన తర్వాత చల్లని నీళ్లను తాగండి. అసలు చల్లని నీటిని తాగకుండా ఉంటేనే మంచిది. ఫ్రిజ్ లో పెట్టిన నీళ్ళ కంటే కుండలో ఉన్న నీటిని తాగండి. వడదెబ్బ బారిన పడకుండా ఈ జాగ్రత్తలు ప్రతీ ఒక్కరూ తీసుకోవాలి.

## ఒంగోలు స్వతంత్ర ఎంపి అభ్యర్ధి జగదీష్‌కు బ్యాట్ గుర్తు కేటాయింపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థి యువజన సంఘాల సమైక్యాంధ్ర ఉద్యమ నేత, ఒంగోలు స్వతంత్ర అభ్యర్థి జగదీష్‌కు ఎన్నికల సంఘం బ్యాట్ గుర్తును కేటాయించింది. గుర్తు బ్యాట్ రావడంపై జగధీష్ హర్షం వ్యక్తం చేశారు. యువత రాజకీయాల్లో రావాలి అనే ఆకాంక్షితో ఉన్న తమకు యువతను ఉత్సాహ పరిచేలా బ్యాట్ గుర్తును కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని రాయిపాటి జగధీష్ కోరారు.

## వాహనాలను తనిఖీ చేసిన అధికారులు



పొదిలి,మేజర్ న్యూస్ : స్సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా స్థానిక మార్కాపురం అడ్డ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద సోమవార%శీ% పలు వాహనాలను అధికారులు తనిఖీ చేశారు. తనిఖీల్లో తాసిల్దార్ మహమ్మద్ జియా,నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి,ఇన్చార్జి ఆర్ ఐ కిలారి సుబ్బారావు, ఎస్ ఎస్ టి టీం సభ్యులు,పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## మేదరమెట్లలో తెలంగాణ మద్యం స్వాధీనం:కేసు నమోదు

అద్దంకి, మేజర్‌న్యూస్: కొరిసపాడు మండలం మేదరమెట్ల పాత గుంటూరు రోడ్డులో నిల్వ ఉంచిన తెలంగాణ మద్యం ఆంధ్ర ప్రదేశ్ మద్యం సీసాలను అద్దంకి సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు సోమవారం సాయంత్రం మేదరమెట్లలోని నిందితుడు ఏ శ్రీనివాసరావు దుకాణం వద్దకు వెళ్లి పరిశీలించగా రెండు తెలంగాణ మద్యం సీసాలతో పాటు మన రాష్ట్రానికి చెందిన ఐదు మద్యం చేశారు లభించాయి. అనంతరం నిందితుడి గృహం వద్ద తనిఖీలు చేయగా ఎలాంటి మధ్యము లభించలేదు. 750ఎంఎల్ పరిమాణం గల ఏడు మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని నిందితుడు ప కేసు నమోదు చేసినట్లు సెబ్ ఎస్సై సైమన్ తెలిపారు.

# అభివృద్ధి నిరోధకుడు జలగన్న

**మొదటి పేజీ తరువాయి** కనీసం 8 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ చెల్లించక చేతులు ఎత్తివేసిన జగన్ రెడ్డి పాలన విద్యార్థులకు శాపంగా మారిందని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నాలుగు వేల మంది విద్యార్థులకు అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా ఆర్థిక సాయం అందించి విదేశాలలో చదువులకు పంపించామని జగన్ రెడ్డి పాలనలో ఒక విద్యార్థి అయిన విదేశీ విద్యకు పంపించకపోగా పథకాన్ని రద్దు చేసిన ఘనత జగన్ రెడ్డికి చెందుతుందని విమర్శించారు. టిడిపి హయాంలో డ్వాక్రా సంఘాలకు 5 లక్షల వడ్డీ లేని రుణాలు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ పరిమితిని మూడు లక్షలకు కుదించారని గుర్తు చేశారు. టిడిపి హయాంలో అన్నా క్యాంటీన్ల ద్వారా ఏడు కోట్ల మంది పేదలకు అన్నం అందించామని వైసిపి అధికారంలోనికి రాగానే అన్న క్యాంటీన్లను ఎత్తివేసి పేదవారి కడుపుపై కొట్టారని విమర్శించారు. మే 13 జరుగు ఎన్నికలలో టిడిపి అధికారంలోనికి రావడం ఖాయమని అభివృద్ధి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తామని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ప్రత్యేక పథకాలను చేపట్టడం ఉన్నామని ఎమ్మెల్యే గొట్టిపాటి తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాన్ని దేశంలోనే సంపన్న రాష్ట్రంగా అభివృద్ధి చేసేందుకు టిడిపి ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పుట్టవారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురుయాదవ్, మండల టిడిపి అధ్యక్షులు గారిపత్రి వెంకటరావు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ, మాజీ ఎంపీపీ సన్నెబోయిన కొండలు, చేవూరి వాసురెడ్డి, కంచేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరుకిచ్చిన హామీలు ఏమయ్యాయి

**మొదటి పేజీ తరువాయి** కందుకూరులో 1400 జి ప్లస్ త్రీ ఇళ్లు కట్టిస్తే, అవి లబ్ధిదారులకు ఇవ్వడానికి మీకు నాలుగేళ్లు పట్టిందని ధ్వజమెత్తారు. లోతట్టు ప్రాంతాల్లో, నాసిరకంగా కట్టిన జగనన్న కాలనీలో ఉండటానికి ఎవరూ ఇష్టపడటం లేదన్నారు. చంద్రబాబు హయాంలో నిరుద్యోగ భృతి ఇస్తే, మీరు వచ్చాక పరిశ్రమలను వెళ్ళగొట్టి ఉద్యోగాలు లేకుండా చేశారని దుయ్యబట్టారు. రామాయపట్నం పోర్టు దగ్గర 8 వేల ఎకరాలను దోచేయడానికి విజయసాయిరెడ్డి నేతృత్వంలో ప్లాన్ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. నాన్ లోకల్ బుర్రా మధుసూదన్‌కు కందుకూరు నియోజకవర్గం గురించి ఏం తెలుసు? కనిగిరిలో మంచి చేసి ఉంటే కందుకూరు ఎందుకు ట్రాన్స్ఫర్ చేస్తారు ? ఇక్కడి ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించి, హడావిడి చేసినంత మాత్రాన జనం హర్షించరని చెప్పారు. కందుకూరులో శాంతిభద్రతలకు వచ్చిన డోకా ఏమీ లేదని, 90కి పైగా పంచాయతీలకు, ఎవరి సాయం లేకుండా మధుసూదన్ ఒక్కడే తిరగగలిగితే, ఆయన లోకల్ అని ఒప్పుకుంటామన్నారు. మే 13 తర్వాత వైసీపీ అభ్యర్థిని కలవాలంటే అడ్రస్ వెతుక్కోవాల్సిందే అని ఎద్దేవా చేశారు. కందుకూరు ప్రజలు విజ్ఞులని, ఈసారి అంత తేలికగా మోసపోరని, ఎవరు ఎలాంటి వారో ప్రజలకు తెలుసు కాబట్టి ఈసారి తెలుగుదేశం పార్టీని గెలిపించబోతున్నారన్నారు. సమావేశంలో వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహ కార్యదర్శి కూనం నరేంద్ర, వలేటివారిపాలెం మండల సీనియర్ నాయకులు బండారు సోమరాజు, పాల్గొన్నారు.

## మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం

**మీడియాతో దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు అన్నారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దళితుల అభివృద్ధి వైసిపి పాలనలోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించి రాష్ట్ర ప్రజలను అంధకారంలోకి నెట్టి వేస్తే, చంద్రబాబు 2020 విజన్ పేరుతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి కోట్లాది రూపాయల సబ్ ప్లాన్ నిధులు తన జన్మభూమి కమిటీ బినామీలుకు దోచి పెట్టి, సంక్షేమ పథకాలు అన్నీ నిరుద్యోగులకు, నిరుపేదలకు అందకుండా నిర్వీర్యం చేశాడని అన్నారు. వైసిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. జిల్లా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పట్రా బంగారం, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, దళిత సంఘాల నేతలు పైనం నాగరాజు, దళిత నాయకులు వద్దిముక్కల సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు నత్తల భీమేశ్, యరజర్ల రమేష్, మాసుపల్లి రాజేష్మ హిళానాయకు రాళ్ళు, బడుగు ఇందిర, చింతగుంట్ల సువర్ణ, మెడబలిమి రాజేశ్వరి, బత్తుల మరియమ్మ, పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో 25 కుటుంబాలు చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో గడికోట పంచాయతీ మాజీ సర్పంచులు ముచ్చుకుండ్ల రామసుబ్బయ్య, మందగిరి రంగస్వామి, దూదేకుల నరసింహులు ఆధ్వర్యంలో దేవనగరం గ్రామానికి చెందిన ఇద్దరు వార్డు మెంబర్లతో సహా 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో స్థానికంగా ఉండే అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

## జనసేనలో చేరిన వైసీపీ కార్యకర్తలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని రాంబట్ల వారి పాలెం గ్రామానికి చెందినవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం పార్టీ కార్యాలయంలో రేపల్లె జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు వారందరికీ జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుకున్నట్టు వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు దూళ్ల సురేష్, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మొహమాటం పృథ్వి, వై రవి కిరణ్, అన్నపురెడ్డి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల పార్లమెంట్ బరిలో 15 మంది

బాపట్ల, మేజర్‌న్యూస్: నామినేషన్ల ఉపసంహరణలో బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గానికి ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. పోటీలో 15 మంది అభ్యర్థులు నిలిచారు.1) కొండ్రు కిరణ్ కుమార్ స్వతంత్ర అభ్యర్థి, 2) గద్దె విజయలక్ష్మి స్వతంత్ర అభ్యర్థి,3) పాలడుగు విజయేంద్ర రావు లిబరేషన్ కాంగ్రెస్, 4) చిన్నం మురళీధర్ ఆల్ పీపుల్స్ పార్టీ, 5) బుస్సా నాగరాజు స్వతంత్ర అభ్యర్థి, 6) తేనేటి కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ, 7) నందిగం సురేష్ బాబు వైఎస్ఆర్సిపి,8) జె.డి శీలం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్,9) కట్ట హేమనాథ్ స్వతంత్ర అభ్యర్థి, 10) మెరుగుపాల సదాశివరావు ఇండియా ప్రజాబంధు పార్టీ, 11) కట్ట ఆనంద్ బాబు స్వతంత్ర అభ్యర్థి,12) పర్రె కోటయ్య జై భీమ్ రావు భారత్ పార్టీ,13) నల్లమల తిరుపతిరావు స్వతంత్ర అభ్యర్థి, 14) డొక్కా జగన్ మోహన్ రావు బహుజన సమాజ్ పార్టీ,15) కట్ట పోగు విజయకుమార్ పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా.

ఉపసంహరించుకున్న ఇండిపెండెంట్ అభ్యర్థులు 1) దేవరపల్లి పాపారావు, 2) తేనేటి. రమ్య కృష్ణ

## పదిలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కర్లపాలెం మండలంలో 10 వ తరగతిలో ప్రతిభకనబరచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా 550 నుంచి 600 లోపు మార్కులు వచ్చిన 10 మంది విద్యార్థులను పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి మెమోంటో అందజేశారు.ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన ఉటుకురి నారాయణ కుమార్తె కు 5116 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం ,అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ,వాసవి క్లబ్ ,క్వీన్స్ క్లబ్ ,అన్నదాన సమాజం సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోసం వచ్చిన వ్యక్తులను నమ్మొద్దు మాజీ మంత్రి నక్కా

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: కేవలం ఎన్నికల కోసం ఎక్కడి నుంచో వచ్చిన వ్యక్తి ఇక్కడే ఉంటారని నమ్మకం ఏమిటి.ఇక్కడ 20 సంవత్సరాలు పని చేసిన వ్యక్తి ఎక్కడికొ వెళ్ళిపోయాడు.వీటిని గమనించుకోవాల్సిన అవసరం నియోజకవర్గ ప్రజలకు ఉందని టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వేమూరు మండలంలోని చదలవాడ,కాకర్లమూడి,వెళ్ళబాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఎన్నికల కోసం వచ్చే వ్యక్తులను నమ్మవద్దని, గత 20 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలతో ఉండే వ్యక్తులు ఎవరో ఆలోచించుకోవాలన్నారు.వేమూరు నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు.రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం సక్రమంగా అమలు కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు.సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను,ఎంపీ అభ్యర్థిగా తేన్నేటి కృష్ణ ప్రసాద్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆయనతోపాటు జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు,అభిమానులు కార్యకర్తలున్నారు.

## స్వర్ణాంధ్ర స్థాపనకు టీడీపీని గెలిపించాలి: నక్కా అఖిలేష్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర స్థాపనకు,భావితవరాల భవిష్యత్తు కోసం,యువత కు ఉపాధి అవకాశాలు లభించాలంటే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని నక్కా ఆనంద్ బాబు తనయుడు నక్కా అఖిలేష్ తెలియజేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ఆంధరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా మాజీ మంత్రి ఆనందబాబును,ఎంపీగా కృష్ణ ప్రసాద్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయం వద్ద నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు వెంటరాగా ముందుగా పంచాయతీ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం భట్టిప్రోలు మెయిన్ రోడ్డు నుండి రథం సెంటర్ మీదుగా,అద్దేపల్లి మసీదు,అక్కడనుండి చావలి సెంటర్



మీదుగా మెయిన్ బస్టాండ్, అల్లూరు కాలువకట్ట పైనున్న ఎస్టీ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు,నాయకులు యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, కనపర్తి సుందరరావు,గాత్రం నారా యణ, డొక్కు శ్రీనివాసరావులు,ఆదిన బసవ పున్నయ్య, ఇర్ఫాన్ బేగ్,వంగర వీరయ్య,ఉక్కడాల ఆనంద్,కొలుసు శ్రీమన్నారాయణ,కంభం సుధీర్,క నపర్తి రమేష్, ఇంతి యాజ్,వేల్పూరి వెంకటరావు,వేల్పూరి నాగేశ్వరరావు, ఎర్రం శెట్టి శంకర్,లంక మురళి,లంకా ప్రసాద్,కుందేటి కోట్లు,శంషుద్దీన్,తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అధిక మార్కులు సాధించిన దేవహర్షిని కి సత్కారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షలలో భాగంగా మండల కేంద్రమైన భట్టిప్రోలుకు చెందిన కుంచే దేవ హర్షిని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.ఈ సందర్భంగా దేవ హర్షిని విద్యన భ్యసించిన స్థానిక మాతా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ కొత్త వెంకట రవితేజ మాట్లాడుతూ సోమవారం మండల కేంద్రమైన చెరుకుపల్లి లోనున్న గీతం కళాశాల యాజమాన్యం పదవ తరగతిలో మూడు విభాగాలలో అధిక మార్కులు సాధించిన పలువురు విద్యార్థులను ఘనంగా సత్కరించటం జరిగిందన్నారు. ఇందులో భాగంగా భట్టిప్రోలు కు చెందిన కుంచే నగేష్ కుమార్-లక్ష్మీ సరోజల కుమార్తె దేవహర్షిని ని, అదేవిధంగా వడ్లమూడి లక్ష్మీదీపికను,లుక్కా శృతి లను గీతం కళాశాల



డైరెక్టర్ సిహెచ్ రామరాజు,ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు లు మెమొంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకురాలు బూర్లే అరుణకుమారి,నగేష్ కుమార్,లక్ష్మీ సరోజ,వి మార్కండేయులు, రాధిక,ఎల్ శివకన్యలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే టీడీపీ పార్టీని ఆదరించండి

నగరం, మేజర్‌న్యూస్: జగన్‌రెడ్డికి తిరిగి అధికారం కట్టబెడితే మన ఆస్తులు వదులుకోవాల్సిందేనని, రాష్ట్రం సుభిక్షంగా సుఖశాంతులతో ఉండాలంటే తెలుగుదేశం పార్టీని ఆదరించాలని రేపల్లె శాసన సభ్యుడు, తాజా ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం మండల పరిధిలోని తాడివాకవారిపాలెంలో ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించి అనంతరం పెదమట్లపూడి, దాసరిపాలెం, మీసాలవారిపాలెం, ఈదుపల్లి గ్రామాల్లోనూ ఇంటింటికీ తిరిగి సైకిల్ గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ఆయనకు అపూర్వ ఆదరణ లభించింది. మహిళలు అనగానికి హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన



పార్టీల నాయకులు మాన్యం నాగ మణి, విచారపు వీరయ్య, చింతల సుబ్బారావు, గుడా రంకయ్య, శివరామకృష్ణ, మత్తి భాస్కరరావు, ఆయా పార్టీల కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అనగాని గెలిస్తే మన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి: డాక్టర్ కమల

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ గెలిస్తే మన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని సత్యప్రసాద్ సోదరి డాక్టర్ అనగాని కమల అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చెరుకుపల్లి టౌన్ లో బ్రాహ్మణ బజారు, కస్తూరి వారి పేట, కొత్తపేట లో ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ను గెలిపించాలని ఆయన సోదరి కమల ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు



సురేష్, ఉపాధ్యక్షులు పృధ్వి, వై రవి కిరణ్, ఎం ఆర్ కె మూర్తి, కందులు వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, ఆవారు రామారావు, సొంటి సుబ్బయ్య, సొంటి కోటయ్య, వాక శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయండి



టంగుటూరు, మేజర్‌న్యూస్: నేడు టంగుటూరు ట్రంకు రోడ్డులో ఉదయం 11 గంటలకు జరుగునున్న ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచార సభను జయప్రదం చేయాలని ఒంగోలు వైకాపా పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండెపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. కొండెపి నియోజకవర్గం లోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులతో టంగుటూరు లోని పార్టీ కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచార సభను జయప్రదం చేయుటకు నియోజకవర్గం లోని ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రావాలని పిలిపించారు. మండలంలోని ప్రతి నాయకులు బాధ్యత తీసుకొని వైకాపా కార్యకర్తలను భారీగా తరలించి టంగుటూరు సభ కనీవినీ ఎరుగని రీతిలో జరిగేలా చూడాలని కార్యకర్తలకు నాయకులకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆదిమూలపు సురేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలోకి చేరికలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ని చాకిచర్ల గ్రామానికి చెందిన సన్నెబో యిన శివరామయ్య, రామకోటయ్య, సుబ్బారావు, బాలకృష్ణ సోమవారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామపార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, పార్టీ నాయకులు చాతల భాస్కర్, మిరియం భాస్కర్, ఎందేటి శ్రీను, సుదర్శి సాంబయ్య ఆధ్వర్యంలో వీరు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొడపాటి సుధాకర్, మట్టెపు రామకృష్ణయ్య, సుబ్బారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సుజువుగా సాగటానికి మీడియా,ప్రజల సహకారం కావాలి

బాపట్ల,మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా విడుదల చేశారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారం ముగియడంతో బరిలో ఉండే అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించారు.అనంతరం అభ్యర్థులకు గుర్తింపు చిహ్నాలను కేటాయించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి మీడియా సమావేశం నిర్వహించారు.బాపట్ల జిల్లాలో 6,29,794 మంది పురుష ఓటర్లు ఉండగా, 6,61,841 మంది మహిళ ఓటర్లు, 81 మంది ఇతర ఓటర్లు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు. జిల్లాలో మొత్తంగా 12,91,716 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారన్నారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలతో కలుపుకొని మొత్తం 104 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. మే 13వ తేదీన ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో 1,510 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 337 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక మైనవిగా గుర్తించామన్నారు. మొత్తంగా 68శాతం పోలింగ్ కేంద్రాలలో అంటే 1,030 పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ, వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను నియమిస్తామన్నారు. అలాగే సంతనూతలపాడు నియోజకవర్గంలోని 128 పోలింగ్ కేంద్రాలలోనూ పై విధానాన్ని అమలు చేస్తామన్నారు.ఎన్నికల నిర్వహణ కొరకు అసెంబ్లీ నియోజకవర్గాలలో డిస్పాచ్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్ లు ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సిబ్బంది నియామకం పూర్తి చేశామన్నారు. వారికి మొదటి దశ శిక్షణ పూర్తి కాగా, మరోసారి మే నెల ప్రారంభంలోనే శిక్షణ ఇస్తామన్నారు. నూతనంగా



ప్రవేశపెట్టిన హెూమ్ ఓటింగ్ కొరకు దివ్యాంగులు, 85 సంవత్సరాలు దాటిన వారి నుంచి 955 దరఖాస్తులు అందాయన్నారు. విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు వినియోగించుకోవడానికి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు ఉన్న వారికి బాపట్ల జిల్లా కేంద్రంలోనే ఓటు వేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. అత్యవసర సేవలలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నంగాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పగటి ఉష్ణోగ్రత అధికంగా నమోదవుతున్నందున ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద షామ్యాన, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దివ్యాంగుల కొరకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికలు సజావుగా సాగడానికి మీడియా, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.సార్వత్రిక ఎన్నికలకు ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భారీ స్థాయిలో పోలీస్ బలగాలను మోహరిస్తున్నామన్నారు. సమస్యాత్మక గ్రామాలలో ముందు నుండే కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకున్నామని, కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ అధికారులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ప్రజలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేసినా, ప్రలోభాలకు గురి చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత నేరస్తులను, రౌడీలను, అల్లర్లు సృష్టించడానికి అవకాశం ఉన్న మొత్తం 10,287 మందిని ఇప్పటి వరకు బైండోవర్ చేశామన్నారు. జిల్లా పరిధిలో మొత్తం 18 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని, మూడు షిఫ్ట్ లలో 24 గంటల పాటు నిరంతరాయంగా వాహన తనిఖీలు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎన్నికల నియమావళి ఉల్లంఘించినందుకు ఇప్పటి వరకు 14 కేసులు నమోదు చేశామన్నారు. పూర్తిస్థాయి విచారణతో నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మే 13న జరగనున్న ఎన్నికలకు సుమారు 3,500 మంది పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1,500 మంది పోలీసులు బలగాలు ఉంటే, కేంద్రం నుంచి 1,000 మంది సాయుధ బలగాలు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి పోలీసు బలగాలు వస్తాయన్నారు.ఈవీఎంలు తరలించే సమయంలో సాయుధ బలగాలతో ఎస్కార్ట్ ఏర్పాటు చేయనున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం సుమారు రూ.4.77కోట్ల విలువైన నగదు, వస్తువులు, అక్రమ మద్యం, ఆభరణాలు, బహుమతులు మొదలైనవి సీజ్ చేసినట్లు వివరించారు. ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తనయుడు బుర్రా వెంకట సాయి ఉలవపాడు గ్రామంలోని పోలేరమ్మ గుడి, రెడ్డి బజారు, వరిగ చేను సంఘం ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కందుకూరు నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని గురించి ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈత కొడుతూ ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: సరదాగా ఈత కొడుతూ ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని మల్లవరం గుండ్లకమ్మ డ్యాం వద్ద సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఒంగోలు రాజపానగల్ రోడ్డు ఐదోవ లైన్‌కు చెందిన గోరిపర్తి భద్రయ్య కుమారుడు సాంబ శివ రావు (38) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనకు ఇంకా వివాహం కాలేదు. ఈనెల 28న స్నేహితులతో కలిసి మల్లవరం డ్యామ్ వద్దకు వెళ్లాడు. సరదాగా ఈత కొట్టేందుకు డ్యామ్ లో దిగగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి పోవడంతో ఆచూకీ తెలియలేదు. మరుసటి రోజైన సోమవారం నీటిపై మృతదేహం తేలడంతో బయటకు తీశారు. ఘటనా స్థలాన్ని ఏ.ఎస్.ఐ రమేష్ పరిశీలించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బాపట్ల అసెంబ్లీ బరిలో 15 మంది

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో 15 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణలో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గానికి 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. పోటీలో 15 మంది అభ్యర్థులు నిలిచారు. 1) శివ భాగ్య రావు కటికల స్వతంత్ర అభ్యర్థి 2) పిట్టు బూసి రెడ్డి స్వతంత్ర అభ్యర్థి, 3) వినయ్ రాజు కొచ్చెర స్వతంత్ర అభ్యర్థి,4) నరేంద్ర వర్మ రాజు వేగేశన తెలుగుదేశం పార్టీ,5) యశ్వంత్ బేతలం స్వతంత్ర అభ్యర్థి, 6) సీతారామరాజు దెందుకూరి స్వాతంత్ర అభ్యర్థి, 7) పిన్ని బోయిన ప్రసాద్ స్వతంత్ర అభ్యర్థి 8) గంటా అంజిబాబు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 9) రేగుల గడ్డ చంద్రశేఖర రావు విడుతలై చిరుతైగల్ కట్చి 10) గొర్ల శ్రీనివాసరావు సమాజ్వాది పార్టీ 11) మరుప్రోలు చెన్నకేశవరెడ్డి స్వతంత్ర అభ్యర్థి 12) కోన రఘుపతి వైఎస్ఆర్సిపి 13) గుదే రాజారావు బహుజన్ సమాజ్ పార్టీ 14) దోనెపాటి శాలిని స్వతంత్ర అభ్యర్థి, 15) రాజేశ్వరరావు దేవరకొండ స్వతంత్ర అభ్యర్థి.

ఉపసంహరించుకున్న అభ్యర్థులు 1) బెజ్జం మల్లికార్జున రావు తెలుగు విజయం పార్టీ 2) వివి కస్తూరి పద్మభూషణ్ శర్మ స్వతంత్ర అభ్యర్థి 3) సలగల రాజా స్వతంత్ర అభ్యర్థి 4) పఠాన్ మహబూబ్ ఖాన్ స్వతంత్ర అభ్యర్థి 5) వడ్డె మొక్కల డేవిడ్ స్వతంత్ర అభ్యర్థి 6) ఉసా తులసిరావు స్వతంత్ర అభ్యర్థి 7) పిల్లి శేఖర్ స్వతంత్ర అభ్యర్థి 8) కట్ట కొరనేలియా స్వతంత్ర అభ్యర్థి 9) ఎనుమల భాస్కరరావు జనవాహిని పార్టీ 10) ఉప్పాల మురళి స్వతంత్ర అభ్యర్థి 11) బడుగు విజయ భరత్ జై భీమ్ రావు భారత్ పార్టీ

## ఆవులమందలో హెూరెత్తిన టీడీపీ ప్రచారం



కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు మండలంలోని ఆవులమంద గ్రామంలో గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు గడపగడప ప్రచార కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గొట్టిపాటి రవి రావడంతో టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం పెరిగింది. ఆయన రావటంతోనే ఆ పంచాయతీలో తన సొంత నిధులతో అయిన సరే, వచ్చే చంద్రన్న ప్రభుత్వం ద్వారా అయినా సరే బ్రిడ్జిని నిర్మించి ప్రజల కష్టాలను తీరుస్తానని తెలిపారు. అలాగే దర్శి నియోజకవర్గం టిడిపి అభ్యర్థిని గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ ప్రసంగిస్తూ మోసపూరితమైన వైఎస్ఆర్సిపి పార్టీలో అనేక కష్టనష్టాలు ఎదుర్కొన్నారని మీకు శాశ్వత తాగునీటిని అందిస్తానని, త్రాగునీటితోపాటు సాగునీటిని కొడకా పంట పొలాలకు ఇచ్చి రైతన్నలను ఆదుకుంటానని, రాకపోకలకు రోడ్లు నిర్మిస్తానని, రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందేలగా గోడౌన్లను గ్రామీణ ప్రాంతాల్లో నిర్మిస్తానని వైద్యాన్ని గ్రామీణ స్థాయిలో అందరికి అందుబాటు అయ్యేవిధంగా ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని దీనికి తమ ట్రస్టు ద్వారా కొన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ద్వారా కొన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మీ కుటుంబాలకు న్యాయం చేస్తానని ఒక్కసారి నారా చంద్ర బాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని అందుకోసం నాకు ఎంపీ అభ్యర్థి మాగంట శ్రీనివాస్ రెడ్డికి సైకిల్ గుర్తుకు మీ ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ఈయన వెంట కురిచేడు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు విరివిరిగా పాల్గొన్నారు.

## దొడ్డవరప్పాడులో బిఎన్ ఎన్నికల ప్రచారం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వెంకటరాజు పాలెం, దొడ్డవరప్పాడు ఎస్సీ కాలనీలలో సోమవారం ఉదయం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమి శాసనసభ అభ్యర్థి బి.ఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. విజయ్ కుమార్‌కి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా డిఎన్ విజయ్ కుమార్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. గతంలో గ్రామంలో మీరు చేసిన అభివృద్ధి తప్ప, గడచిన ఐదు సంవత్సరాలలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని ప్రజలు బిఎన్ ఎదుట వాపోయారు. గతంలో మీరు వేసిన రోడ్లు తప్ప, ఇప్పటికీ కూడా వాటికి గడచిన ఐదు సంవత్సరాలు కాలంలో సైడు కాలువలు కూడా నిర్మాణం చేపట్ట లేకపోయారని, గతంలో మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మేము గుర్తు చేసుకొని విజయ్ కుమార్‌కి తమ పూర్తిస్థాయి మద్దతు ప్రకటిస్తున్నామని ముక్తకంఠంతో తెలియజేశారు. తదుపరి విజయ్ కుమార్ ఇంటింటికి వెళ్లి ప్రజలందరినీ కలిసి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడితే తాము చేపట్టబోయే అభివృద్ధి-సంక్షేమం, సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాటిబండ్ల అజయ్ బాబు, తెలుగు యువత అధ్యక్షులు చుండూరి రఘురాం, మాజీ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి, గోవాడ సురేష్, దాసరి శీను, బొమ్మల కోటేశ్వరరావు, 9వ వార్డు మెంబర్ బొమ్మల శ్రీనివాసరావు, బొమ్మల చంద్రశేఖర్, పంతగాని చంద్రశేఖర్, గోపతోటి యిర్మియా, గోపతోటి ఏసయ్య, గోవాడ నాగ చంద్రబాబు, కొత్తిమీర నాగేశ్వరరావు, కొత్తిమీర ప్రకాశం, యడ్లపల్లి నాగేశ్వరరావు, కొత్తిమీర సుబ్బారావు, కొత్తిమీర మురళి, కొత్తిమీర రవిచంద్ర, కొత్తిమీర బాబురావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

రేపల్లె మేజర్ న్యూస్: నియోజకవర్గంలో వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోనికి వలసలు వచ్చే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపికి మద్దతు తెలుపుతూ పలువురు పార్టీలోనికి రావటంతో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ వారికి సాదర స్వాగ తం పలుకుతూన్నారు. మండల పరిధిలోని మోర్లవారి పాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మి తిరుపతమ్మతో పాటు 10 కుటుంబాల వారు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సమక్షంలో పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగా సత్యప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించిన యువత పెద్ద ఎత్తున పార్టీలోనికి రావడం శుభ సూచకమన్నరు. వైసిపి పాలకులు అభివృద్ధిని మరిచి, అవినీతి, అరాచక పాలన సాగించారని విమర్శించారు. వైసిపి పాలనలో పంచా యతీల్లో అభివృద్ధి నిలిచిపోయినట్లు తెలిపారు. టిడిపి తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ సం క్షేమ పథకాల మ్యానిఫెస్టో కి ఆకర్షితులై మరియు రాష్ట్ర అభి వృద్ధి కోసం టిడిపిలోకి చేరికలు భారీగా పెరిగాయి అన్నారు. రాష్ట్రంలో సైకో పాలనను తరిమికొట్టేందుకు టిడిపి, జనసేన సంయుక్తంగా వైసీపితో పోరాడుతున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు పంతాని మురళీధర రావు, గూడపాటి శ్రీనివాస రావు, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాతా ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిపై నమ్మకంతో చేరికలు

**- వైసీపీ వీడి టిడిపిలో చేరిన ఆదామ్సా సాదక్**

**- కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఉగ్ర**

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు రాబోయే ఎన్నికల్లో సీఎం కావడం ద్వారా రాష్ట్ర పరిస్థితులు బాగుంటుందని ప్రజలు, నాయకులు నమ్మడంతోనే వైసీపీ వీడి టిడిపిలోకి వలసలు పెరుగుతున్నాయని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి



డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదామ్సా షేక్ సాదక్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వైసీపీ వీడి టిడిపిలో చేరారు. వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరథ రాములు, టిడిపి పార్లమెంటు కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్. గౌస్ బాషా, మాజీ ఎంపిటీసీ సభ్యులు యిర్రి కోటిరెడ్డి, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.





# మీ ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యత నాది

**- ఇంటూరి నాగేశ్వరరావు**

గుడ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గుండ్లపాలెం, రాళ్లపాడు గ్రామాల్లో తెలుగుదేశం బిజెపి, జనసేన ఉమ్మడి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ నేను మీ అందరికీ సుపరిచితుడిని నియోజకవర్గ అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై నా దగ్గర ప్రణాళిక ఉంది. యువత, మహిళలకు ఉపాధి కల్పించడంపై రాబోయే ప్రభుత్వంలో దృష్టి పెడతాను అని తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి పనులన్నీ తెలుగుదేశం హయాంలో చేసినవేనని ఈ ఐదేళ్లలో అభివృద్ధిని వైసిపి మరిచిపోయిందన్నారు. గుండ్లపాలెం, రాళ్లపాడు గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాను అని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు బొబ్బూరి నాగేశ్వరరావు, గొంది రాము, నరసింహారావు, యన మలమంద రమణయ్య, పాపనబోయిన శ్రీనివాసులు, దశయ్య, గుత్తా మాలకొండయ్య, చెరుకూరి సూర్యనారాయణ వెంకట నరసింహం, ప్రభు దాసు,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా అభ్యర్థులను గెలిపించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులైన ఇంటూరి నాగేశ్వరరావు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికు ఎన్నికల్లో రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఇంటూరి సౌజన్య ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 5వ వార్డు బృందావనం, యువరాజ్ థియేటర్ , మూడో వార్డు ఉప్పు చెరువులోని పాలిటెక్నిక్‌కాలేజి ఏరియాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. వేసే ప్రతి ఓటు అభివృద్ధికి, సంక్షేమానికి దారి చూపిస్తుంది. ఈ ఐదేళ్లు కష్టాలు అనుభవించిన ప్రజలకు మంచి నాయకుడిని ఎన్నుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎవరైతే రాష్ట్రాన్ని బాగు చేస్తారని మీరు అనుకుంటున్నారో వారికి అండగా నిలబడండి అని కోరారు. తన భర్త ఇంటూరి నాగేశ్వరరావు ప్రజల మనిషి. ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చారు. మేము చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇకముందు కూడా కొనసాగుతాయి. మీ సమస్య ఏదైనా, దాన్ని పరిష్కరించే బాధ్యత మాది. ఒక అవకాశం ఇవ్వండి. మీ అందరికీ సేవ చేసే భాగ్యం కల్పించండి అంటూ స్థానికులతో మాట కలుపుతూ ప్రచారంలో అడుగులు వేశారు. వార్డు అధ్యక్షులు దాసరి ప్రమోద్, జంగాల రాఘవ, పాలేటి కోటేశ్వరరావు, గేరా నరేష్, సుదర్శి శ్యామ్, గేరా పవన్, పొనుగోటి రమేష్, ముప్పవరపు వేణు, మనపాటి సుబ్బరాజు, భవనాశి వెంకటేశ్వర్లు, గుర్రం మధు, షేక్ కరీముల్లా, వేముల ఫణీంద్ర, మనోజ్, రుద్రబోయిన పోతురాజు, చల్లగుంట్ల బ్రహ్మయ్య, కందుల వెంకటరావు, మాధవ, ఇత్తడి సురేష్, శ్యామల, భవనాసి శిరీష, కంసాని మయూరి, షేక్ హాజరతమ్మ, నందికనుమల లక్ష్మణరావు, గుమ్మా శివ, సంగా పాండురంగారావు పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

# సంతమాగులూరు లో వైసీపీకి భారీ షాక్

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలో సోమవారం నాడు వైసీపీకి సుమారు 60 కుటుంబాలు రాజీనామా చేసి టిడిపిలో చేరాయి స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం మండలంలోని పుట్ట వారి పాలెం గ్రామంలో నిర్వహిం చిన ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో మండలంలోని సజ్జాపురం గ్రామానికి



చెందిన మాజీ సర్పంచ్ తేలప్రోలు వెంకటరావు ఆయనతో పాటు సుమారు 50 కుటుంబాలు వైసీపీని వీడి స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ కు సంఘీభావం తెలిపి టిడిపిలో చేరారు సజ్జాపురం నుండి చేరిన వారిలో ఆదిరెడ్డి లక్ష్మారెడ్డి ధూళిపాళ్ల ప్రసాద్ వంకాయలపాటి శ్రీను తేలప్రోలు శ్రీను గోరంట్ల అచ్చయ్య ఓట్ల అంకమ్మరావు చావ్లా శ్రీనివాసరావు గోరంట్ల నారాయణ మర్రి పేరయ్య అనంతవరపు డేవిడ్ పులి ప్రసాద్ తదితరులు ఉన్నారు

**ఏల్చూరు నుండి పది కుటుంబాల చేరిక :**

మండలంలోని ఏల్చూరి గ్రామానికి చెందిన దుర్గ సాని అంకిరెడ్డి బొగ్గుల అంజిరెడ్డి ఆధ్వర్యంలో 10 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో టిడిపిలో చేరాయి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్న బోయిన గురు యాదవ్ టిడిపి సీనియర్ నాయకులు బాపట్ల అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు కంచేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధమైతున్న ప్రజాగళం సభావేదిక

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజి ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడు పాల్గొనన్నున ప్రజా గళం సభావేదిక సిద్ధమై తున్నట్లు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్ధి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక కొత్తపేట బైపాస్ పక్కన ఉన్న పార్టీ కార్యాలయం వద్ద సోమవారం వేదిక ఏర్పాటుకు ఎంఎం కొండయ్య భూమి పూజ నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ మే 1వ తేది బుధవారం నారా చంద్రబాబునాయుడు చీరాల పర్యటనకు విచేస్తున్నారని తెలిపారు. పర్యటనలో భాగంగా ప్రజా గళం సభ నిర్వహిస్తారని, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో సలగల రాజశేఖర్, బాచిన చెంచు గరటయ్య, పసుపులేటి సాయి, షేక్ భాషా, షేక్ కాలేషా, తోట అశోక్‌చక్రవర్తి తదితర ఉమ్మడి కూటమి నాయకులున్నారు

# ఎమ్మెల్యేగా కందులకు, ఎంపీగా మా గుంటకు ఒక్క అవకాశం ఇవ్వండి



పొదిలి,మేజర్ న్యూస్: మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా మా గుంట శ్రీనివాస్ రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కందుల నారాయణరెడ్డి సోదరి లక్ష్మి, మరదలు రమణలు కోరారు. సోమవారం స్థానిక 12 ,14 వార్డుల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి రానున్న ఎన్నికల్లో కందుల, మాగుంట లను గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన లక్ష్మి ,రమణ మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి పూలమాలవేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద,రాంబుపాల్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ , మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు,పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దుస్ , జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపిటీసీ సయ్యద్ ఇమామ్ సాహెబ్ , మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిడిపి జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ ,మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహర్ ఉన్నిసా బేగం , ముల్లా ఖయ్యూం, ఖల్నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# మా నాన్నను ఆశీర్వదించండి

**కందుల కుమార్తె కందుల నందిని**

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : మా నాన్న కందుల నారాయణరెడ్డిని మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా, మా గుంట శ్రీనివాస్ రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కందుల నారాయణరెడ్డి కుమార్తె కందుల నందిని కోరారు. కందుల నారాయణరెడ్డి, మాగుంట శ్రీనివాస్ రెడ్డిల గెలుపులు కాంక్షిస్తూ సోమవారం మండలంలోని వెలిగండ్ల గ్రామం లో ప్రచారం



నిర్వహించారు. ఇంటింటికి మన కందుల ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా నాయకులతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం చేశారు . టిడిపి అమలు చేయనున్న ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు యాదవ్ ,మండల తెలుగుదేశం నాయకులు తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి , వెలిగండ్ల గ్రామ తెలుగుదేశం నాయకులు చెన్నారెడ్డి, పాల్గొన్నారు.





# దోసెలు పోస్తూ వినూత్న ప్రచారం చేసిన నరేంద్ర వర్మ

బాపట్లటౌన్ మేజర్‌న్యూస్: టిడిపి బాపట్ల అసెంబ్లీ అభ్యర్థి సోమవారం పట్టణంలో వినూత్న ప్రచారం నిర్వహించారు. పలు దుకాణాలు, బడ్డీ కోట్లు, తోపుడు బండ్లు వారి దగ్గరకు వెళ్లి ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రచారం బాపట్ల పట్టణంలోని 24, 25,వార్డుల్లో విస్తృతంగా సాగింది. చిరు వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, సామాన్య, మధ్యతరగతి, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల సమస్యలపై వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ వచ్చేది ప్రజలందరి సంక్షేమం, అభివృద్ధి కోరే సంకీర్ణ ప్రభుత్వమని ప్రజలకు ధైర్యం చెప్తూ బాపట్లలో వేగేశన నరేంద్ర వర్మ అనే తాను ఎమ్మెల్యేగా, తెన్నేటి కృష్ణప్రసాద్ ఎంపీగా గెలిచిన వెంటనే చంద్రబాబునాయుడు సారథ్యంలో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్ధి సాధనే లక్ష్యంగా పని చేస్తామన్నారు. గత వైసీపి పాలన లో ప్రజలు పడిన కష్టాలను తొలగించి బాపట్ల సర్వతోముఖాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారిస్తామని నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చారు. ప్రజల ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో? జన రంజకమైన పథకాలను సూపర్ సిక్స్ రూపంలో తెలుగుదేశం పార్టీ సిద్ధం చేసిందని, సూపర్ సిక్స్ పథకాలే కాకుండా బాపట్ల నియోజకవర్గ ప్రజల కోసం లోకల్ మ్యానిఫెస్టోని కూడా సిద్ధం చేసి నట్లు వేగేశన నరేంద్రవర్మరాజు ప్రజలకు వివరించారు. ఇవన్నీ ప్రజలకు సక్రమంగా అందించా లనే ధ్యేయంతో మీముందుకొచ్చానని ఒక్కసారి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ప్రజలను అభ్యర్థించారు. సైకిల్ గుర్తుకి ఓటేసి తెలుగు దేశం పార్టీ మిత్రపక్ష కూటమి బలపరిచిన తనను ఎమ్మెల్యేగానూ, తెన్నేటి కృష్ణప్రసాద్‌ని ఎంపీ గానూ గెలిపించి బాపట్ల నియో జకవర్గ అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని వేగేశన పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బాపట్ల ఎంతో? గొప్ప ప్రాంతమని, ఈ ప్రాంత ప్రజలకు సేవే చేసే అదృష్టం కలిగినందుకు సంతోషంగా ఉందని, బాపట్ల ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభి వృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామ న్నారు. రానున్న సంకీర్ణ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు సారథ్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్య పడుతుందని, అందులో బాపట్లకు ప్రముఖ స్థానం ఉండేలా ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్ర వర్మరాజు, ఎంపీగా తెన్నేటి కృష్ణప్రసాద్ అనే నేను శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని కావున తమ అమూల్యమైన ఓటుముద్రను సైకిల్ గుర్తుపై వేసి వేగేశన నరేంద్రవర్మ రాజుని ఎమ్మెల్యేగానూ, తనను ఎంపీగానూ గెలిపించా లని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టీడీపి,బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దామచర్ల, మాగుంటను అఖండ మెజార్టీతో గెలిపించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని 29వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## 29వ డివిజన్‌లో పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీ బృందం ఎన్నికల ప్రచారం

కొనిజేడు బస్టాండ్ సెంటర్లో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ కరపత్రాలను అందజేసి, పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌ని, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించమని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రాచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేకల నరసింహారావు పోతంశెట్టి దుర్గాప్రసాద్, జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దండే అనిల్, బూత్ ఇన్‌చార్జ్‌లు ఎండ్లూరి నాగేశ్వరరావు, గుంజి విజయలక్ష్మి, డీలక్స్ మస్తాన్, ఆటో మస్తాన్, సయ్యద్ రబ్బాని, షేక్ సుభాని, మేకల నారాయణ, అయినాబత్తిన వెంకటేష్, చెన్ను శివ, దేవరకొండ నవీన్ బాబు, పసుపులేటి ప్రభు, కండ్లగుంట మస్తాన్ బాబు, మన్నేపల్లి శ్రీను, గుర్రం ఆకాష్, శ్రీనివాసరావు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# మళ్లీ అవకాశం ఇవ్వండి

## ఒంగోలు నియోజకవర్గాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తా

## కొత్తపట్నంలో బాలినేని ఎన్నికల ప్రచారం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కొత్తపట్నం గ్రామంలో మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఊరిలోని నాయకులు కార్యకర్తలు వాసన్నా అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వాసన్నా ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ఇప్పుడు వాడికి డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగవలసిన పని గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలియజేశారు. ఆ మిగిలిన పనులను పూర్తి చేయటానికి నాకు మరో అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 5 ఏళ్లలో జనరంజిక పాలన అందించారని కొనియాడారు. గ్రామ సచివాలయం వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచి ఉన్నాడు. ఇంటి వద్దకే అందిస్తున్న సంక్షేక పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి మాత్రమే అని అన్నారు సంక్షేకం అభివృద్ధి రెండు కళ్ళుగా వాళ్లేనా అందిస్తుందని తెలిపారు. ఒంగోలులో ఐదేళ్లు ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఎన్నో అడ్డంకులు ఎదురైనా టిడిపి నేతలు ఎన్నో కుట్రలు పండిన నగరంలో 25 వేల ఇళ్ల పట్టాలు అందించామని తెలిపారు. 2024 గెలిచిన తర్వాత 25 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామని భరోసా కల్పించారు. రానున్న ఎలక్షన్‌లో మరొకసారి టిడిపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నా పథకాలను గురించి వివరిస్తూ అలాగే సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఐలవరంలో ఇంటింటి ప్రచారం



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామం లో 225 బూత్ లో మే 13 వ తారీకు జరిగే ఎలక్షన్ క్యాంప్ ప్రచార పర్వంలో భాగంగా బూత్ క్యాంపింగ్ వేమూరు నియోజకవర్గ అభ్యర్థి నక్కా ఆనందబాబు, పార్లమెంటు అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ లను అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజలను ఈ సందర్భంగా కోరారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి ప్రచారం చేయడం జరిగింది. ఇంటింటికి ప్రచార పర్వంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, కూరపాటి రఘురామయ్య, మాచర్ల సత్యనారాయణ, మాచర్ల మురళీకృష్ణ, మాచర్ల మురళి, ఆకురాతి శ్యాంబాబు,అడిగోపుల శ్రీనివాసరావు, బట్టు నాగరాజు,ఐలవరం గ్రామ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రచారం జోరు



కంభం, మేజర్‌న్యూస్:పట్టణంలోని కందులాపురం సెంటర్లో ప్రచారంలో భాగంగా ముఖ్య అతిథిగా ఒంగోల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి, గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, జనసేన గిద్దలూరు ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబా, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్యక్రమాన్ని ఉద్యేసించి వారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ఇటువంటి అభివృద్ధి జరగలేదని జగన్ పాలన సైకో పాలనాను పారతోలాలని ఐదేళ్లలో ఒక ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేని అసమర్ధ ప్రభుత్వం జగన్ రెడ్డిది. ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఐదేళ్లలో లేకపోవడం యువత భవిష్యత్తు వృధా అయిపోయిందని ఇసుక ద్వారా భవన నిర్మాణ కార్మికులను ఈ ఐదేళ్లలో పెట్టిన ఇబ్బందులను వారు ఎన్నటికీ మర్చిపోరని ఈసారి జగన్ ప్రభుత్వం పై వారు తగిన బుద్ధి ఖచ్చితంగా చెప్తారని అలాగే ప్రతి ఒక్కరిపై కరెంట్ బిల్లులను తొమ్మిది సార్లు పెంచి ప్రజలపై అధిక భారం వేసారని అలాగే మధ్యతరగతి వారు ఈ ప్రభుత్వంలో స్థలాలను కొనలేని పరిస్థితికి తీసుకు వెళ్లారని ఈ ఐదేళ్లలో రిజిస్టర్ చలానాలు నాలుగు సార్లు పెంచి ప్రజలపై అధిక భారం మోగిన ఈ ప్రభుత్వాన్ని కచ్చితంగా పారతోనాలని ఈ సందర్భంగా అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి, గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తూముల అశోక్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయి బాబా, బీజేపీ నాయులు, కంభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# కందుల సమక్షంలో 20 కుటుంబాలు చేరిక

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో తర్లుపాడు మండలం జగన్నాథపురం మాజీ సర్పంచ్ కటారి చిన్న కాశయ్య, మాజీ వైస్ సర్పంచి, తంగిరాల చంటి వారి అనుచరులు, కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన పెండెం శ్రీను, పెండెం వజ్రమ్మ, పెండెం హరి, నుంజల కొండయ్య, గణపతి, దారా చెన్నయ్య, సౌరి, జడ్జ రవణమ్మ, పెండెంవెంకటేశ్వర్లు, బాలకృష్ణ, శ్రీరాములు, వెంకట్రావు, శివరావు, నల్లగొండ రామయ్య, మోడీ వీరబ్రహ్మం, నాగబ్రహ్మం, ఆదయ్య, తాడి రమణయ్య, మూడమంచు చిన్న కొండయ్య, పిన్నెబోయిన చిన్న గురవయ్య, మంద వెంకటేశ్వర్ రెడ్డి, మోడీ చిన్న ఆదయ్య, మేకల రాజు, తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువా లు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కందుల నారాయణరెడ్డి గెలుపునకు కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాషాపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల శ్రీనివాసులు, మండల టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## వైసీపీలో తిరుగుబాటు మొదలైంది



పామూరు, మేజర్‌న్యూస్: ప్రజల్లో వైసీపీ పట్ల తిరుగుబాటు మొదలైందని తెలుగుదేశం పార్టీ వగ్గంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం వగ్గంపల్లి గ్రామంలోని బైరెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందన్నారు. రామరాజ్యం రావాలంటే నారా చంద్రబాబు నాయుడు సీఎం కావాలన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. మే 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైరెడ్డి నాగిరెడ్డి, ఉప్పుగండ్ల రమేష్, రావి నాగార్జున చౌదరి, ఎలికా నాగశేషులు, గుమ్మలంపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

## కోలాహలంగా సీతారాముల వనమహోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమడుగుల పంచాయతీ వెంకటాయచెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠల సందర్భంగా సీతారాముల వనమహోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి సమీపంలోని చెట్లవద్దకు సీతారాముల స్వాములవార్లను మేళతాళాలు గ్రామస్థుల రామనామస్మరణతో బాణసంచా పేలుళ్ళమధ్య నిర్వహించి పూజలుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామానికి తీసుకువచ్చి దేవస్థానంలో ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వాహకులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలిపించాలని విస్తృత ప్రచారం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీ 13వ బ్లాకు 45వ బూత్ పరిధిలో మన మార్కాపురం వైఎస్ఆర్సీపీ అభ్యర్థి అన్నా రాంబాబుకి, మన ఒంగోల్ పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపు కొరకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్న ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చాతురాజుపల్లి అంజమ్మ శ్రీనివాసులు, 13వ వార్డు అధ్యక్షులు సయ్యద్ ఖలీల్, మైనార్టీ అధ్యక్షులు ఖాదర్, ఎమ్.రాంరెడ్డి, గఫూర్, దస్తగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చందనరామేశ్వరరావు మాతృమూర్తి వియోగం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబు రావు విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీ, రక్షిత ఫార్మా కంపెనీ అధినేత చందన రామేశ్వరరావు మాతృమూర్తి కనకదుర్గమ్మ సోమవారం అకాలమరణం చెందారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు, విద్యాసంస్థల చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రెటరీ కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి, ట్రెజరర్ కదిరి బాలకృష్ణ, విద్యాసంస్థల సభ్యులు, కళాశాలల డీన్స్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్, పలువురు కనకదుర్గమ్మ మృతిపట్ల విచారాన్ని వ్యక్తం చేసి సంతాపాన్ని తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# వైసీపీ ఎంపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాలను గెలిపించాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంటు వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుల విజయాన్ని కాంక్షిస్తూ వైసిపి ఐటి వింగ్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం పట్టణంలో పెద్ద ఎత్తున ప్రదర్శన జరిగింది. ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు విద్యా రంగ అభివృద్ధి గణనీయంగా ముందుకు సాగుతుందని ఆయన గుర్తు చేశారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతు న్నారని అన్నారు. అందులో భాగంగా 500 కోట్ల రూపాయల నిధులతో మార్కాపురం ప్రాంతంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు.




# కాలేజీ బస్సు ఢీకొని బీటెక్ విద్యార్థి మృతి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు సమీపంలోని పేస్ కాలేజీ వద్ద సోమవారం ఉదయం బీటెక్ విద్యార్థి వెంకటేష్‌ను కాలేజీ బస్ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. తెలిసిన వివరాలు ప్రకారం కొండేపి గ్రామానికి చెందిన పొర్లికొండ వెంకటేష్(20) పేస్ కాలేజీలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతూ సోమవారం కొండేపి నుండి బయలుదేరి వల్లూరు సమీపంలోని పేస్ కాలేజీలో జరిగే పరీక్షకు హాజరవుటకు ఉదయము 9 గంటలకు పేస్ కాలేజ వద్ద బస్సులో దిగి కాలేజ్ వైపు సర్వీస్ రోడ్డు దాటుతుండగా అదే సమయంలో పేస్ కాలేజీ బస్సు సింగరాయకొండ మండలం పాకల నుండి బయలుదేరి పేస్ కాలేజీ వద్దకు చేరుకొని పొర్లికొండ వెంకటేష్‌ను బస్సు ఢీ కొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంతో వెంకటేష్ డివైడర్ మీద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం జరగటంతో పోలీసులు వైద్య చికిత్స నిమిత్తం ఒంగోలుకి తరలిస్తుండగా వెంకటేష్ మార్గమధ్యంలోని మృతి చెందినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# దద్దాలను ఆశీర్వదించి గెలిపించండి: దద్దాల మంజుభార్గవి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైసిపి అధిష్టానం ఆశీస్సులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు, ప్రజల దీవెనలతో రానున్న ఎన్నికల్లో కనిగిరి అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా పోటీచేయుచున్న డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ను ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుమీద ఓటువేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి దద్దాల మంజుభార్గవి ప్రజలను కోరారు. సోమవారం సాయంత్రం మండలంలోని పెదరాజుపాలెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ పందిళ్ళ నాగమణి ఆధ్వర్యంలో నాయకులు గ్రామస్థులు మంజుభార్గవికి ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకుని జగనన్న సంక్షేమప్రభుత్వ స్థాపనకు ప్రతిఒక్కరు ఫ్యాను గుర్తుమీద ఓటువేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని తెలుపుతూ ఇటీవల వైసీపీ అధిష్టానం ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలు అందించి ముఖ్యమంత్రిగా మరలా జగన్మోహనరెడ్డి నాయకత్వంలో మరిన్ని సంక్షేమ ఫలాలు అందించడానికి అదేవిధంగా కనిగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రజలకు సేవలు అందించడానికి ప్రతిఒక్కరూ తమ కుటుంబాన్ని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దద్దాల మంజుభార్గవి వెంట సర్పంచ్ పందిళ్ళ నాగమణి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# బాపట్ల అసెంబ్లీ ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల అసెంబ్లీకి మే 13న జరుగునున్న సార్వత్రిక ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు బాపట్ల ఎన్నికల అధికారి చామకూరి శ్రీధర్ సోమవారం తెలిపారు. 31 మంది అభ్యర్థులు 47 నామినేషన్లు దాఖలు చేశారు .వాటిలో ఐదు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి .మిగిలిన 26 నామినేషన్లలో 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మిగిలిన 15 మంది అభ్యర్థుల వివరాలు వారికి కేటాయించిన ఆయన ప్రకటించారు. వారిలో 4 అభ్యర్థులు గుర్తింపు పొందిన పార్టీల వారు కాగా, రిజిస్టర్ పార్టీ అభ్యర్థులు ముగ్గురు,స్వతంత్ర అభ్యర్థులు 8 మంది ఉన్నారు.

**అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు..**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంటా అంజిబాబు హస్తం, వైసిపి అభ్యర్థి కోన రఘుపతి ఫ్యాన్, టిడిపి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు సైకిల్, గుదే రాజారావు బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తులు కాగా, దేవరకొండ రాజేశ్వర రావు పిరమిడ్ పార్టీ టెలివిజన్ గుర్తు, రేగులగడ్డ చంద్రశేఖర రావు విసీ కే పార్టీ గ్యాస్ సిలిండర్, గొర్ల శ్రీనివాసరావు సమాజవాది పార్టీ సైకిల్ పంపు గుర్తులను కేటాయించారు

**స్వతంత్ర అభ్యర్థులు..**

దోనేపాటి శాలిని , రూమ్ కూలర్ గుర్తు, పిన్ని బోయిన ప్రసాద్ బ్యాట్ గుర్తు, పిట్టు బూసి రెడ్డి టీవీ రిమోట్ గుర్తు ,మరుప్రో లు చెన్నకేశవరెడ్డి ఓడ గుర్తు, బేతాళం యశ్వంత్ ఎయిర్ కండిషనర్ గుర్తు, కొచ్చర వినయ్ రాజు యాపిల్ గుర్తు, కటికల శివ భాగ్య రావు విజిల్ గుర్తు, దెందుకూరి సీతారామరాజు, గ్లాస్ థమ్ బ్లర్ గుర్తులు కేటాయించి నట్లు తెలిపారు.

# మార్కెట్‌లోకి నూతన గ్రేడ్ టొయోటా రూమియన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మార్కెట్‌లోకి నూతన గ్రేడ్ టొ యోటా రూమియన్ వచ్చింది. టొయోటా కిర్లోస్కర్ మోటర్ విడుదల చేసింది. సోమవారం అధికారికంగా టొయోటా రూమియన్ కొత్త గ్రేడ్ జీ-ఏటి ధరలతో బుకింగ్‌లను తిరిగి తెలిచినట్లు అధికారికంగా ప్రకటించారు. టికెఎం వైస్ ప్రెసిడెంట్, సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్, శబరి మనో హర్, టొయోటా రూమియన్ లైనప్‌కి కొత్త గ్రేడ్‌ను జోడిం చడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. జీ- ఏటి వేరి యంట్ బుకింగ్‌లు ఇప్పుడు తెరవబడ్డాయి. ఆగస్ట్ '23లో విడుదల చేసినప్పటి నుండి, టయోటా రూమియన్ కస్టమ ర్‌లలో ఉత్సాహాన్ని సృష్టించింది. ఆరోగ్యకరమైన బుకిం గ్‌ల కు దారితీసింది. మా విలువైన కస్టమర్‌లు చూపిన ప్రేమ, నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వస్తున్నామన్నారు. అధునాతన ఫీచర్లు, అసాధారణమైన పనితీరుతో, టొయోటా రూమి యన్ అద్భుతమైన యాజమాన్య అనుభవం కోసం వెతు కుతున్న వివేకవంతులకు ప్రాధాన్యత ఎంపికగా మారుతుందని విశ్వసిస్తున్నామన్నారు.

## ఓటు హక్కుతో వన్స్ మోర్ కోన: కోన రమాదేవి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో కోన రఘుపతి సతీమణి కోన రమాదేవి కోడలు కోన అపురూప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి గెలుపు కోసం బాపట్ల పట్టణం భీమా వారి పాలెంలో ఇంటింటి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి కోన రఘుపతి నీ ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్సిపి కాలనీలో ప్రజలంతా సంతోషంగా ఉన్నానని కోన రమాదేవి అన్నారు. ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని భీమా వారి పాలెం ప్రాంత ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వన్స్ మోర్ కోన అంటూ ప్రజలు పెద్ద ఎత్తున నినాదించారు. ఈ ప్రచారంలో బాపట్ల నియోజకవర్గ వైయస్సార్సిపి నాయకు లు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## రామచంద్ర యాదవ్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి అమానుషం

ఒంగోలు, మేజర్‌న్యూస్: పుంగనూరులో బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కాన్వాయ్‌పై పెద్దిరెడ్డి బ్యాచ్ రాళ్ల దాడిని చేయడం సిగ్గు చేటని ఆ పార్టీ ప్రకాశం జిల్లా సమన్వయ సారధి అడ్వకేట్ నర్రావుల శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. అన్నీ వర్గాల నుండి రామచంద్ర యాదవ్‌కు వస్తున్న ప్రజాధారణ చూడలేక ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడటం పరికిపంద చర్య అని సోమవారం పత్రికా ప్రకటన ద్వారా మండిపడ్డారు. ఈనెల 25వ తేదీన పుంగనూరు అసెంబ్లీ అభ్యర్థిగా రామచంద్ర యాదవ్ నామినేషన్ వేసే కార్యక్రమానికి సుమారు 25 వేల మంది ప్రజలు వచ్చారన్నారు. జీర్ణించుకోలేకపోయిన పెద్దిరెడ్డి చిల్లర రాజకీయాలకు తెర లేపారు. రామచంద్ర యాదవ్‌కి వై క్యాటగిరి సెక్యూరిటీ ఉంది, రూట్ మ్యాప్‌ను కూడా ముందే ఇవ్వడం జరిగింది. దాడులకు పాల్పడే వారిని నిరోధించాల్సిన పోలీసులు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. ఈ సంఘటనపై ఈసీకి ఫిర్యాదు చేస్తాం, దీనికి బాధ్యులైన వైసిపి ఆకతాయిలను, అధికారుల్ని సస్పెండ్ చేసే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

చీరాల, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమైతుందని మాజి శాసన సభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ తనయులు ఆమంచి సేతు వెంకయ్య మరియు ఆమంచి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని దేవాంగపురిలో సోమవారం ఆమంచి కృష్ణమోహన్ తనయులు 10,11, 12, 13 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ తనయులు మాట్లాడుతూ గతంలో జరిగిన అభివృద్ధి గురించి వివరిస్తూ రాబోయే ఐదు సంవత్సరాలలో అభివృద్ధి చెందాలంటే మనమందరం కాంగ్రెస్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తన తండ్రి అయిన ఆమంచి కృష్ణమోహన్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బట్ట శ్యామ్, గుత్తి వెంకటయ్య, చల్లా కోటి, బండారు శ్రీనివాసరావు, జాగాబత్తుని కోటి, శ్యాంసుందర్, మాటూరి రాఘవేంద్రరావు, బద్ధం అనుదీప్, కార్న్ శివ గణేష్, మూర్తి రెడ్డి, రాజు మణికంఠ రెడ్డి, జాండ్రపేట యూత్, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## వైసీపీ అధికారంలోకి వస్తే సంక్షేమమే

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తే సంక్షేమమే అని ఎమ్మెల్యే అభ్యర్ధి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. మున్సిపాలిటీ పరిధి లోని 11వ వార్డులో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి వైసీపీ మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు.



ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్ధిగా నందిగం సురేషను, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 'మద్దాళి' కి కళాసేవారత్న జాతీయ పురస్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావుకు హైదరాబాద్‌లోని సుందరయ్య కళానిలయంలో ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమి 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైకోర్టు రిటైర్డ్ జడ్జి, చైర్‌పర్సన్ రిటైర్డ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ హైదరాబాద్, జస్టిస్.డా.జి.చంద్రయ్య, జాతీయ వినియోదారుల (మండలి కేంద్రప్రభుత్వ సంస్థ) అధ్యక్షులు మందడి కృష్ణారెడ్డి, సరస్వతీ ఉపాసకులు, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ, కేంద్ర సంగీత నాటక అకాడమి మెంబరు, న్యూఢిల్లీ, కూచిపూడి నాట్యగురువులు కళారత్న.డా.శ్రీమతి



ఎస్.పి.భారతి, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు మెంబరు పెంటపాటి కృష్ణాదిశేషు, లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కామిని శ్రీనివాసులు, కూచిపూడి నాట్యగురువులు కళాభూషణ్ డా.సురభి లక్ష్మీ శారద, ఆల్‌ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపకులు డా.ఇ.ఎస్.సూర్యనారాయణ చేతుల మీదగా డా.మద్దాళి మాధ వరావుకు కళాసేవారత్న జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. మెమెంటో, ప్రశంసాపత్రంతో పాటుగా మద్దాళి మాధవరావును ఘనంగా సన్మానించారు. కళారంగం,సేవా రంగంలో విశిష్ట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు మరియు చీమకుర్తి పట్టణంలో గానగంధర్వుడు ఘంటసాల విగ్రహం ఏర్పాటు చేయటం, అంతే కాకుండా దాతల సహకారంలో స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణకు త్వరలో భూమిపూజ కార్యక్రమాలు చేపడుతున్నట్లు మద్దాళి తెలిపారు. వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయటం, దివ్యాంగులకు దుస్తులు, నోటు పుస్తకాలు, క్రీడాభివృద్ధికి తన వంతుగా సహాయంగా జగ్జీవన్‌రావ్ యూత్ ఫోర్స్ కు క్రికిట్ కిట్లు, బదిరుల పాఠశాల, అంధుల పాఠశాలలో ప్లేట్లు, గ్లాసులు, చాపలు తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకెళుతున్న మద్దాళి మాధవరావుకు కళాసేవారత్న జాతీయ పురస్కారం అందుకోవటం పట్ల చీమకుర్తి పట్టణంలోని పలు స్వచ్ఛంద సంస్థలు, పలు సాహిత్య సంస్థలు, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## పేదల బ్రతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

### – ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్ధి జివెద్ అన్వర్

పొదిలి,మేజర్‌న్యూస్: పేదల బ్రతుకులు మారాలంటే రానున్న ఎన్నికల్లో కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావాలని మార్కాపురం కాంగ్రెస్ అభ్యర్ధి సయ్యద్ జావెద్ అన్వర్ అన్నారు. సోమవారం స్థానిక ఒంగోలు రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు.కేంద్రంలో నరేంద్రమోడి కులాలు,మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును అడ్డుపెట్టుకొని సిఎం జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు.అన్నివర్గాలకు న్యాయం జరగాలంటే రానున్న ఎన్నికల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలన్నారు.అనంతరం 10,11,12వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు.అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను,ఎంపిగా ఈదా సుదాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పొదిలి, కొనకనమిట్ల, మార్కాపురం,



తర్లుపాడు మండల అధ్యక్షులు షేక్ నసరుద్దీన్,ధర్నాసి సుబ్బారావు, ఇస్మాయిల్, బడేసాహెబ్,సిపిఎం,సిపిఐ నాయకులు ఎం రమేష్,కెవి రత్నం,షేక్ బాబావలి,జిల్లా ఉపాధ్యక్షులు నేతపాలెం బాబు,మండ కిస్సాల్ అధ్యక్షులు కొత్తపులి వెంకట్వేరరెడ్డి,దేసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి ,అన్నాలకు నిండు మనస్సుతో ఆశీర్వదించండి

### – ఎన్నికల ప్రచారంలో అన్నా కోడలు అన్నా అనూష

పొదిలి,మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో ఎంపి అభ్యర్ధి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్ధి అన్నా రాంబాబులను నిండు మనస్సుతో ఆశీర్వదించాలని అన్నా రాంబాబు కోడలు అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనుషా అన్నారు.మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్ధి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ సోమవారం 20వ వార్డులో అన్నా అనూష ఇంటింటా ఎన్నికల



ప్రచారం నిర్వహించారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఆమె ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్ధించారు.కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కెవి రమణారెడ్డి,శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు,శ్రావణి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిపి వెలిశెట్టి విజయగౌరి,మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు,ఉడుముల పిచ్చిరెడ్డి,కొత్తూరి శ్రీను,చేపూరి బాబు,మల్లెల ఏబు,జూపల్లి ఏడుకొండలు,నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మండల మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,మెట్టు రమణమ్మ,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం,తాతా లక్ష్మి సింధూరి,తాతా హరిత,తాతా మాధవి,మోరా అరుణ,మోరా సుబ్బమ్మ,దేవిరెడ్డి పుష్పాసుబ్బారెడ్డి, దేవిరెడ్డి రమాంజనేయులు,వరికూటి శిరీషా,గుంటూరి అనురాధ,ఁ పుష్ప, ఉడుముల రమణమ్మ,పద్మ,దోర్నాల మౌనిక,లక్ష్మి ,దింటకుర్తి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డు ఎన్నికల ప్రచారంలో ముద్దర్ల శీను, బెల్లం రమాదేవి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 11వ వార్డులో బ్రిటన్ కాంపౌండ్, చర్చి కాంపౌండ్, గాంధీ బొమ్మ సెంటర్ పర్యటించి ప్రజల యోగ క్షేమాలను, వారి సమస్యలను తెలుసుకొని 2019లోని మేనిఫెస్టో 99 శాతం పూర్తి చేసుకొని 2024 కొత్త మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన ప్రయోజనాలను ప్రజలకు



వివరించి చెప్పడంతో పాటుగా గిద్దలూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి ప్రజా నాయకులు కేపీ నాగార్జున రెడ్డిని, ఎంపీ అభ్యర్ధి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మే 13న జరుగు సాధారణ ఎన్నికలను మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసీ వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ భర్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు .ముద్దర్ల శ్రీను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బెల్లం రమాదేవి, ఓబయ్య, అల్లూరయ్య, కిరణ్, బాబు, వైస్సార్సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్రాభివృద్ధి



దొనకొండ, మేజర్‌న్యూస్: దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అందుకోసం త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్లూరు కొండారెడ్డి కోరారు దొనకొండ మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో దేశంలో మతోన్మాద బీజేపీని దానితో జతకడుతున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదు అన్నారు పేదరికం నిరుద్యోగం విపరీతంగా పెరిగిందన్నారు పెరిగిన గ్యాస్, పెట్రోల్, నిత్యవసర ధరలకు ప్రజలు విలవిలలాడుతున్నారనీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టిందన్నారు కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కి మొట్టమొదటిగా ప్రత్యేక హోదాపై తొలి సంతకం చేస్తారన్నారు. దొనకొండ మండలంలో ఎప్పటినుంచో ఉన్న నీటి సమస్యను ఎవరు తీర్చలేకపోయారన్నారు. దొనకొండ గుండ్లకమ్మ నేలను ఇరిగేషన్ ద్వారా మంచినీటికి సాగునీటికి ఏర్పాటు చేస్తామన్నారు. దొనకొండలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండటం వలన ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి ఇక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. మీలో ఒకరిగా మీ వద్దకు వచ్చామని ఆదరించి ఆశీర్వదించండి దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లె అంజయ్య, తాండవ రంగారావు, కంకణాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాభివృద్ధి

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని రామాపురం గ్రామంలో మండల నాయకులు వీరప్పనేని వెంకన్న చౌదరి గ్రామ మాజీ సర్పంచ్ కామేపల్లి నారాయణమ్మ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సూపర్ సిక్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అయినా మహాశక్తి ఆడబిడ్డ నీది అన్న దాతకు సాయం దీపం పథకం కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం తదితర పథకాల గురించి వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఒక రాగానే ఈ పథకాలన్నీ అమలు అవుతాయని అందుకోసం మన వంతు బాధ్యతగా దర్శి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి పోలయ్య తాండ్ర వెంకటేశ్వర్లు, విప్పర్ల శేషు, సింగంనేని హనుమంతు, ఫణిదపు వీరాంజనేయులు, జలసూత్రం శ్రీను, యాగంటి పోలయ్య, వేగినాటి శ్రీనివాసరావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉగ్రను సత్కరించిన బీసీ నాయకుడు తిరపతయ్య

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మాజీ డీలర్, మండల టీడీపీ సీనియర్ బిసి నాయకులు ఇసుకపల్లి తిరపతయ్య ఘనంగా సత్కరించారు. ఆదివారం రాత్రి కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు జరిగిన కనిగిరి నియోజక వర్గ కుమ్మరి (శాలివాహన) సామాజికవర్గ ఆత్మీయ సమావేశం సందర్భంగా



ఉగ్రను సత్కరించి కనిగిరి నియోజకవర్గంలో కుమ్మరి సామాజికవర్గానికి చెందిన ప్రతిఒక్కరిని కలిసి టీడీపీకి మద్దతు ఇచ్చేవిధంగా తనవంతు కృషిచేస్తానని అదేవిధంగా మండలంలో టీడీపీ భారీ ఆధిక్యత సాధించడానికి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వంలో రామరాజ్యం స్థాపనకు సమన్వయంగా టిడిపి ప్రకటించిన పథకాలు గ్రామాల్లో మరింత ప్రచారంచేసి గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ కుమ్మరి సామాజికవర్గ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా టిడిపి గడప గడప ప్రచారం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయితీ రావూరిపేట నందు ఎన్నికల డోర్ టు డోర్ క్యాంపెనింగ్‌ను మద్దులూరి మాల కొండయ్య కుమారుడు గౌరీ అమర్నాథ్ నిర్వ హించారు. రానున్న ఎన్నికలలో చీరాల అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ



జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను, బీసీ డిక్లేషన్ ద్వారా వచ్చు ప్రయోజనాలను ప్రజలకు వివరించి ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చీరాల తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యని, బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాగడదండ రవికుమార్, నాసిక వీరభద్రయ్య, ఒలుకుల కోటయ్య, పాగడదండ వెంకటేశ్వర్లు, కర్ణ శ్రీనివాస్, గుత్తి కుమార్, పత్తిపాటి శ్రీనివాసరావు, ఒలుకుల అయ్యప్ప, పింజల సుబ్రహ్మణ్యం, పింజల భాస్కర్, గుత్తి భాస్కర్, సబ్జా వెంకట సుబ్బారావు, పింజల రేణుకేశ్వరరావు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి 10 కుటుంబాలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వైసీపీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన దేశాయిపేట పంచాయితీ నీలకంఠాపురం గ్రామం నందు 10 కుటుంబాలను ఆమంచి సాదరంగా ఆహ్వానించారు. గత పాలనలో ఆమంచి చేసిన అభివృద్ధి పనులను గుర్తించి సోమవారం ఆమంచి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నా దేశాయిపేట నీలకంఠాపురం గ్రామం నాయకులు కొల్లుకుల శ్రీను,



సోమశేఖర్, పవన్ కుమార్, బాలసుబ్రమణ్యం. ఎన్నికలలో భాగంగా సోమవారం చీరాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ హేమచంద్రరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల లింగమూర్తి, బాలబ్రహ్మం,బండ్ల బాబు, కర్ణ ఇందు శకర్, గుత్తి రామలింగా వరప్రసాద్, గుంటూరు సాంబశివరావు, దంతం గోపాల కృష్ణ, పింజల గోవర్ధన్, గుత్తి మల్లయ్య, లీల రఘునాథరావు, పృధ్వి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి మద్దతు తెలిపిన బుర్ల శివ మిత్రులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కాయిపాలెం గ్రామంలో బుర్ల



శివ ఆధ్వర్యంలో జంగిలి రవిచంద్ర, నక్కల శివ కోటేశ్వరరావు, గొల్లప్రోలు వెంకటేశ్వర్లు చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు వారి సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

# వైసీపీని గెలిపించాలని విస్తృత ప్రచారం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగనన్న సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ఫ్యాన్ గుర్తుమీద ఓటువేసి గెలిపించాలని జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పలువురు నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని బోయమడుగుల



సచివాలయం పరిధిలోని వెంకటాయచెరువు, బాలుపల్లి, పిల్లిపల్లి, బోయమడుగుల, తుంగూడు, దేవకీమర్రి గ్రామాల్లో మండల వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకుని గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వంలో అర్హతకలిగిన ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో అవినీతి రహిత సంక్షేమపాలన అందించి అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా అందుబాటులో సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసి ప్రభుత్వ పథకాలను ప్రజలవద్దకు అందించడానికి వాలంటీర్లను నియమించి అర్హత కలిగిన కుటుంబానికి అందించినట్లు రానున్న ఎన్నికల్లో సామాన్య కుటుంబం నుండి వచ్చిన మంచివ్యక్తి విద్యావంతుడు సౌమ్యుడు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దద్దాల నారాయణను కనిగిరి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా అదేవిధంగా నమ్మకానికి మారుపేరు సహృదయుడు అయిన చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల వైసిపి అధిష్ఠానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి సంక్షేమపాలన కొనసాగింపుకు వైసిపిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, మండల వైసిపి అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, మండల జెసియస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, జిల్లా వైసీపీ టియుసి అధ్యక్షుడు మేకల చిన తిరపతయ్యయాదవ్(బాలు), జిల్లా సర్పంచుల సంఘం కార్యదర్శి బొట్లా చిరంజీవి, మండల వైసిపి యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, మండల వైసిపి ఎస్సీసెల్ అధ్యక్షుడు యల్.టోనీప్రకాష్, నాయకులు మెడిబోయిన అటేలయ్య, యం.నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి,యం.మొరార్జీ, పి.వెంగళరావు, యన్.వెంకటేశ్వర్లు, పులి రామిరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, జి.బాలయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## సంజీవరాయుని పేట 70 కుటుంబాలు వైసీపీలో చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని సంజీవరావుపేట గ్రామం నుండి గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సమక్షంలో స్వచ్ఛందంగా సంజీవరాయుని పేట గ్రామం ఎస్సీ పాలెంకు చెందిన చందాల పెద్ద బాబు కొమ్మునూరి చిన్న విరయ్య



టిడిపి నుండి 50 కుటుం బాలు, చాగం పెద్ద కోటిరెడ్డి 20 కుటుంబాలు వైఎస్ఆర్ సీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కెపి నాగార్జున రెడ్డి అందర్నీ చాలా ఆప్యాయంగా పలకరిం చారు. ఎమ్మెల్యేగా మిమ్మల్ని గెలిపించుకొని మా నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపించుకుంటామని గ్రామస్తులు భరోసా ఇచ్చారు. మే 13న జరిగే సాధారణ ఎన్నికలలో ఎమ్మెల్యే ఓటు, ఎంపీ ఓటు ఫ్యాన్ గుర్తుపై ఏసీ ఏయించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొర్ర కృష్ణారెడ్డి, ఉయ్యాలవాడ సర్పంచ్ భాస్కర్, తాతిరెడ్డి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీను, దుగ్గిపోగు రామయ్య రంగయ్య, మల్లయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఆర్టీసీ బస్సు దగ్ధం

### - బస్సులో ప్రయాణికులు క్షేమం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు నాయుడుపాలెం సమీపంలోనే ఐఓసి వద్దా ఆదివారం రాత్రి 23 మంది ప్రయాణికులతో ప్రయాణిస్తున్న తెలంగాణ ఆర్టీసీ బస్సు షార్ట్ సర్క్యూట్ వలన దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. తెలిసిన వివరాలు ప్రకారం తెలంగాణ రాష్ట్రం కోదాడ బస్సు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 23 మంది ప్రయాణికులతో తిరుపతి నుండి హైదరాబాదుకు బయలుదేరి ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో తూర్పు నాయుడుపాలెం సమీపంలోనే ఐఓసీ దగ్గరికి రాగానే బస్సులో



షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగటంతో బస్సు డ్రైవరు పరిస్థితిని గమనించి వెంటనే బస్సు నిలిపివేసినట్లు తెలిపారు. ఈ సంఘటన అర్ధరాత్రి జరగటంతో ప్రయాణికులు భయపడి వెంటనే బస్సు దిగి ప్రమాదం నుండి తప్పించుకొని ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదము జరగకుండా బస్సు డ్రైవరు మెలుకువతో బస్సును ఆపి ప్రయాణికులు క్రిందకి దించటంతో ప్రయాణికులు క్షేమంగా ఉన్నారు. బస్సు కాలిన సంగతి అని అగ్నిమాపక అధికారులకు తెలియజేయడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి బస్సు మంటలను ఆర్పేసినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలంకి వెళ్లి బస్సు సర్క్యూట్ గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రశ్నార్థకంగా మారిన యువత భవిష్యత్తు

### నాల్గవ వార్డులో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం

అద్దంకి, మేజర్‌న్యూస్: గడిచిన ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. పట్టణంలోని నాలుగో వార్డులో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఆయన తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మినీ మేనిఫెస్టో సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత అంటే కలల ఖనిజాలు అని



అలాంటి కనిజాలకు గులకరాయికి ఇచ్చిన విలువ కూడా జగన్ ఇవ్వలేదని అన్నారు. ప్రవేట్ కంపెనీలను తరిమేసి, నైపుణ్యాభివృద్ధి నిలిపివేసి యువతను నిరుద్యోగులుగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో నిరుద్యోగ యువత ఉపాధి వెతుక్కుంటూ పరాయి రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి కల్పించారని ఆంధ్రప్రదేశ్లో ఉద్యోగాలు అంటే మాల్స్ లోనో, చిన్నచిన్న కారా?నాల్లోనూ పనులు చేసే దుస్థితి ఏర్పడిందన్నారు. మరలా జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే నవ్యాంధ్ర వృద్ధాంధ్రాగా మారనుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చదువుకున్న నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో నాలుగు లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన, నిరుద్యోగ యువ తకు 3000 నిరుద్యోగ భృతి కల్పించడమే,



కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టడంతోనే మొదటి సంతకం డీఎస్సీ పైన పెడతానని చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పథకాల అమలులో ఎటువంటి వివక్ష లేకుండా అర్హులైన పేదలకు అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సంపద సృష్టించగల సమర్థత గల నాయకుడు స్పష్టమైన విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని యువత కలల సౌధాన్ని నిర్మించడం అలాంటి నాయకత్వానికి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. మే 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కృష్ణప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

# 30 కుటుంబాలు టిడిపిలో చేరిక

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని చందవరం గ్రామపంచాయతీ నుండి వీరప్పనేని వెంకన్న చౌదరి బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారితో డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి దర్శి నియోజకవర్గంలో గొట్టిపాటి లక్ష్మి గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వల్లపునేని ఆదినారాయణ, తోట కోటేశ్వరరావు, సింగంనేని హనుమంతరావు, విప్పర్ల శేషు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి మన కందుల ప్రచారంలో విగ్నేష్ రెడ్డి

పొదిలి, రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి తనయుడు విగ్నేశ్వర్ రెడ్డి సోమవారం నిర్వహించారు. ఒంగోలు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి మార్కాపురం అభ్యర్థిగా తన తండ్రి కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ,పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న మార్కాపురం వైకాపా అభ్యర్థి అన్నా

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని వింజనర్తిపాడు, దేవిరెడ్డి పల్లె, నాగంపల్లి, సల నూతల, చిన మలగుండం,గొట్లగట్టు గ్రామాలలో వైకాపా మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప, గడప తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు ఆదరించాలని,ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీఐబిసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ మారబోయిన మురళీకృష్ణ యాదవ్,జడ్పీటీసీఅక్కి దాసరి ఏడుకొండలు, మాజీ సర్పంచ్ ఉడుముల గురువారెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ కంకణాలరమేష్, మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచి తాతిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పెద్ద వెంకట్ రెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పున్నం శ్రీను, సర్పంచ్ వెంకట మురళి,ఉప సర్పంచ్ గాడి కోనేటి రెడ్డి,నాయకులు ఉడుముల కాశిరెడ్డి, నాగం బాల గురవయ్య, బి మాలకొండయ్య, మాజీ ఎంపీటీసీలు పెద్ద వెంకటయ్య, గోనుగుంట్ల శ్రీనివాసులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సజ్జాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన హనిమిరెడ్డి

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : అద్దంకి వైసిపి ఇన్చార్జ్ పాణ్యం హనీమీ రెడ్డి సోమవారం మండలంలోని సజ్జాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు రాష్ట్రాన్ని సంక్షేమం వైపుగా నడిపించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించాలని అద్దంకి నియోజకవర్గం నుండి తనను ఆశీర్వదించాలని అనిమిరెడ్డి కోరారు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు విద్యా దీవెన వసతి దీవెన అమ్మ ఒడి చేనేతకు చేయూత రైతు భరోసా వంటి అభివృద్ధి పథకాలను చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందిందని మే 13వ తేదీ జరుగు ఎన్నికలలో వైసీపీని ఆశీర్వదించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వెంకారెడ్డి స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# పేదలు బాగుండాలంటే మళ్లీ ఫ్యాన్ రావాలి

## - జడ్పిటిసి గుంటక

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: పేదల బతుకులు బాగుండాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా దద్దల్ నారాయణ ఒంగోలు ఎంపీ శ్రీరెడ్డి భాస్కర్ రెడ్డినీ గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా ఎంపీటీసీగా అధ్యక్షులు విడుదల జెడ్పిటిసి గుంతక తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో దానికి బస్టాండ్ సెంటర్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. సంక్షేపాన్ని అభివృద్ధిని రెండు కళ్ళుగా పరిపాలించిన మంచి మనిషి ముఖ్యమంత్రి అని వైయస్ జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు. ప్రతి ఇంటికి తిరిగి పాంప్లెట్లను అందజేశారు జగన్ విడుదల చేసిన మెనుపేస్ట్ గురించి వివరించారు. వీరి వెంట మాజీ జెడ్పిటిసి రమణ



తిరుపతిరెడ్డి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, తాతపూడి సురేష్ బాబు, నాగూర్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్ రెడ్డి, మండల సచివాల కన్వీనర్ పళ్ళ సుబ్రహ్మణ్యం, వైఎస్ఆర్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంజి రవీందర్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపిలోకి గంగరాజు యాదవ్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి అమరావతి గ్రౌండ్ ఆఫీసులో డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి మీద అభిమానంతో సీతారాంపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు మల్లె బోయిన గంగరాజు యాదవ్, యెదుళ్ళ చెరువుగ్రామానికి చెందిన వైసిపి నాయకుడు,చితన బోయిన రమణయ్య యాదవ్ వైసిపి పార్టీని వీడి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో సోమవారం చేరటం జరిగింది. ఉగ్ర



నరసింహారెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని నా మీద నమ్మకంతో తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన గంగరాజు యాదవ్‌కు చింతన బోయిన రమణయ్యకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ స్కూల్స్ అధినేత కుందూరు తిరుపతిరెడ్డి, సానికొమ్ము విజయభాస్కర్ రెడ్డి, హనుమంతునిపాడు మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, బీరం వెంకటేశ్వర రెడ్డి, చల్లా సురేంద్రబాబు, కోటపాటి రమేష్ రెడ్డి, గాయం రామిరెడ్డి, ఉడుముల సుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి సుమిత్ర తిరుపతిరెడ్డి, యక్కంటి మాలకొండ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నా రాంబాబు, చెవిరెడ్డిల గెలుపు కోసం ముస్లిం పెద్దలు ప్రచారం

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎన్నికల ప్రచార భాగంగా ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో ప్రతి గడపగడపకు ముస్లిం మైనార్టీలకు మమేకమవుతూ మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్న రాంబాబు గెలుపు కొరకు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపు కొరకు మార్కాపురం పట్టణానికి చెందిన మైనార్టీ పెద్ద నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీనామా చేసిన వాలంటీర్లు అందరూ పాల్గొన్నట్లు మార్కాపురం సోషల్ మీడియా రఫీ తెలిపారు.



# రామచంద్ర యాదవ్ కాన్వాయ్‌పై పెద్దిరెడ్డి అనుచరుల దాడి అమానుషం : మిరియం

ఒంగోలు, మేజర్‌న్యూస్: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్న భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కాన్వాయ్‌పై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు దాడి చేయటాన్ని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీసీవై పార్టీ నాయకుడు రామచంద్ర యాదవ్‌పై, బీసీవై పార్టీ కార్యకర్తలపై దాడికి పాల్పడి వాహనాలకు నిప్పు పెట్టి భయాందోళన సృష్టించిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషనర్ వారు పుంగనూరు నియోజకవర్గంలో ఇతర పార్టీలను ప్రచారం చేయకుండా దాడులకు ప్రోత్సహిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా తెలిపారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి

## - ఎస్సై పులి శివ నాగరాజు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద గొల్లపల్లి తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో సిఆర్పిఎఫ్ బలగాలతో ఫ్లాంగ్ మార్చ్ ఎస్సై పులి శివ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగచుకోవాలని ఉన్నారు. సమస్య ఆత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా పెట్టి సీసీ కెమెరాలు బంధించి ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లోని పురవీధుల్లో బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హస్తం గుర్తుకు ఓటు వేయండి

## - దొనకొండ ఎన్నికల ప్రచారంలో ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని దొనకొండలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపిగా బరిలోకి దిగిన ఈదా సుధాకరరెడ్డి దర్శి అసెంబ్లీ అభ్యర్ పుట్లూరి కొండారెడ్డితో కలిసి దొనకొండలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. దొనకొండ యంపి మండల కార్యదర్శి సిరుపల్లి అంజయ్య, సిపియం తండవ రంగారావు, కాంగ్రెస్ కార్యకర్తలు, సిపియం కార్యకర్తలు, ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసింది. ఇస్తామన్న హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఈదా సుధాకరరెడ్డి విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని ఇవేమి రాలేదని రాష్ట్రంలో లిక్కర్, ఇసుక, గనుల మాఫియా నడుస్తుందని, జిల్లాలో వైసిపి, టిడిపి అభ్యర్థులు ఇద్దరు స్థానికులు కారని ఒకరు నెల్లూరు, ఒకరు చిత్తూరు నుండి వచ్చారన్నారు. వీరి వ్యాపారాల కోసమే ఇక్కడ పోటీ చేస్తున్నారని, ప్రజల కోసం కాదని తెలిపారు పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకుని అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది. అభివృద్ధికి నోచుకోని ప్రకాశం జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, అభివృద్ధిలోకి రావాలి. చెయ్యి గుర్తును గెలిపించండి చేయూత ఇస్తుందని తెలిపారు. సాయంత్రం దర్శి పట్టణంలో రోడ్ షో చేశారు. ఈ కార్యక్రమంలో వుద్దండి మల్లికార్జునరావు , తెలగాలపూడి బుజ్జి, ఉంగరాల శ్రీను, దర్శి నాయకులు పాల్గొన్నారు.



# అన్నా, చెవిరెడ్డిల గెలుపు కోసం మున్సిపల్ చైర్మన్, వైకాపా నాయకులు ప్రచారం

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 4వ, 8వ వార్డులలో ప్రచార కార్యక్రమంలో పాల్గొని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపుకొరకు గడపగడప తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబుకు తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీ కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు పాల్గొన్నారు.





## నేడు ఒంగోలుకు నారా లోకేష్ రాక

### యువతతో 'లోకేష్ ముఖాముఖి'ను విజయవంతం చేయాలి

### టిడిపి యువత, నేతలు, తెలుగు మహిళలు భారీగా తరలిరావాలి

### దామచర్ల జనార్ధన్ పార్టీ శ్రేణులు పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు ఒంగోలులో నారా లోకేష్ చేపట్టబోయే యువతతో ముఖా ముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలు నగరంలో గుంటూరు రోడ్డులోని ఏ1 ఫంక్షన్ హాల్ ఎదురుగా వున్నా స్థలం నందు నారా లోకేష్ యువగాళం పేరుతో యువతతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఒంగోలు నియోజకవర్గంలోని యువత, తెలుగు యువత సభ్యులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు అందరూ పెద్ద ఏత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మర్రిపూడిలో నేడు బాలకృష్ణ ఎన్నికల ప్రచారం

### బహిరంగ సభను జయప్రదం చేయండి

### రాష్ట్ర టిడిపి కార్యదర్శి దామచర్ల సత్య



మర్రిపూడి, మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన మర్రిపూడి లో మంగళవారం సాయంత్రం హిందూపురం ఎమ్మెల్యే ,సినీ నటుడు బాలకృష్ణ ఎన్నికల ప్రచార బహిరంగ సభకు హాజరవుతారని, సభను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య కోరారు. ఈ సందర్భంగా సిద్ధమవుతున్న హెలిప్యాడ్ ప్రాంగణాన్ని సోమవారం అయన పరిశీలించారు. మంగళవారం నాలుగు గంటలకు జరిగే బహిరంగ సభలో బాలకృష్ణ తోపాటు ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులు ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కొండపి తెలుగుదేశం పార్టీ ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి తదితరులు పాల్గొంటారని దామచర్ల సత్య తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఆదరించండి...ఒంగోలును అభివృద్ధి చేస్తా





### నగరంలో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతా

### ప్రతీ రోజు త్రాగు నీరు అందిస్తాం

### 33వ డివిజన్‌లో దామచర్ల ఎన్నికల ప్రచారం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆదరించండి, అన్నీ విధాలుగా ఒంగోలు నగరాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ నగర ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం 33వ డివిజన్‌లో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌తో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి, టిడిపి గెలుపు ఎంత అవసరమో వివరించారు. సైకల్ గుర్తుకు ఓటేసి టిడిపి అభ్యర్ధులను గెలిపించాల ని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దిరెడ్డి సూర్య ప్రకాశ్‌రెడ్డి, జనసేన కల్యాణ్ ముత్యాల, బిజేపి ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ ఐ. సీతారామయ్య, కటారి సుధాకర్ యాదవ్, వీరబ్రహ్మాచారీ. పి. తిరుపల, పి. ప్రసాద్‌రావు, ఎస్. రవి కుమార్ యాదవ్, మిరియం కమల్, తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రత ఉండాలి

### – రైస్‌లో ఈవిఎంల భద్రత, ఓట్ల కౌంటింగ్ ఏర్పాట్లను ఎన్నికల జనరల్ అబ్జర్వర్లుతో కలిసి కలెక్టర్ సందర్శన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈవీఎంల భద్రత, ఓట్ల కౌంటింగ్ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లను రైస్ కాలేజీలో చేస్తున్నట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. జిల్లాకు వచ్చిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు అరవింద్‌కుమార్ చౌరాసియా, మయూర్ కె మెహతాల తో కలిసి సోమవారం సాయంత్రం రైస్ కాలేజీని కలెక్టరు, ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్ సందర్శించారు. కాలేజీ ప్రాంగణాన్ని అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. అన్ని నియోజకవర్గాల నుంచి వచ్చిన ఈవీఎంలను సురక్షితంగా భద్రపరిచే విధంగా తరగతి గదులలో చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ ఈ సందర్భంగా వారికి వివరించారు. కాగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఎలక్ట్రిఫికేషన్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక పరికరాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని అబ్జర్వర్లు ఈ సందర్భంగా సూచించారు. కాగా, రెండు మూడు రోజుల్లోనే ఈ విధంగా మార్పులు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓట్ల కౌంటింగ్ రోజున కూడా ఎలాంటి లోపాలు లేకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా అబ్జర్వర్లకు కలెక్టర్ వివరించారు. ప్రవేశ మార్గంలోనే ఐడి కార్డులను తనిఖీ చేసి అభ్యర్థులను, సిబ్బందిని లోపలకు అనుమతిస్తామని, నేరుగా సంబంధిత కౌంటింగ్ గదిలోకే వెళ్లేలా బారికేడ్లు ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం ప్రత్యేక రంగులతో కూడిన ఐడి కార్డులను వారికి ఇస్తామని కలెక్టర్ చెప్పారు. మొత్తం ప్రాంగణాన్ని సీసీటీవీల పర్యవేక్షణలోకి తీసుకుంటున్నామని, ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు తెలియజేసేలా పాత్రికేయులకు ప్రత్యేక కేంద్రం కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. కాగా, భద్రతపరంగా చేపడుతున్న చర్యలను, అందుబాటులో ఉన్న బలగాల వివరాలను ఎస్పీ ఈ సందర్భంగా అబ్జర్వర్లకు తెలియజేశారు. ఈ సందర్శనలో వారి వెంట డిఆర్ఓ ఆర్. శ్రీలత, ఇతర నోడల్ ఆఫీసర్లు ఉన్నారు.







# విజయం మనదే...

### ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న డిజే

### 33వ డివిజన్‌లో దామచర్లకు ప్రజలు సాదర స్వాగతం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 33వ డివిజన్‌లో సోమవారం ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి యోగయ్య యాదవ్‌లతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసు కుంటున్నారు. డివిజన్‌లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గార్లపాటి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, నల్లూరి రవి, భీమవరపు యలమంద, యోహాను, ప్రవీణ్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఒంగోలు ఎంపి ఎన్నిక బరిలో 25మంది అభ్యర్థులు

### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు లోక్ సభ నియోజకవర్గము నుంచి మొత్తం 25 మంది పోటీలో నిలిచినట్లు రిటర్నింగ్ అధికారి మరియు కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు సోమవారం మధ్యాహ్నం 3 గంటలతో గడువు ముగియడంతో పోటీలో నిలిచిన అభ్యర్థుల వివరాలను ఆయన వెల్లడించారు. నామినేషన్ల పరిశీలన అనంతరం 25మంది పోటీలో ఉన్నారని, వారిలో ఎవరూ తమ నామినేషన్లను ఉపసంహరించుకోలేదని చెప్పారు. వీరిలో నలుగురు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తరఫున అభ్యర్థులుగా ఉన్నారని తెలిపారు. మరో ఐదుగురు గుర్తింపు లేని రిజిస్టర్డ్ పార్టీల తరఫున పోటీ చేస్తున్నారని, 16 మంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నాని కలెక్టర్ చెప్పారు. పోటీలో నిలిచిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎలక్షన్ సింబల్స్‌ను ఆయన కేటాయించారు. అనంతరం 7(ఏ) ప్రకటన విడుదల చేశారు. దీని ప్రకారమే పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ పేపర్ పబ్లిష్ అవుతుందని తెలిపారు.